



www.jananinadam.com

Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక



**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460



సంపుటి: 1 సంచిక: 278 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | గురువారం 08-05- 2025 | ➤ పేజీలు : 8 | ➤ వెల : రూ.2.00




## ఆపరేషన్ సిందూర్.. ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటన రద్దు

ఢిల్లీ,: పాక్‌తో ఉద్రిక్తతల వేళ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు. మూడు దేశాల పర్యటను రద్దు చేసుకున్నారు. క్రొయేషియా, నార్వే, నెదర్లాండ్స్ దేశాల పర్యటనను ప్రధాని రద్దు చేసుకున్నట్లు అధికార వర్గాలు బుధవారం వెల్లడించాయి. గత నెల 22న పెహల్‌గామ్‌లోని మినీస్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ఉగ్రవాదులు నరమేధం సృష్టించిన విషయం తెలిసిందే. పర్యాటకులే లక్ష్యంగా విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు.



## ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

- సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ
- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్

హైదరాబాద్,మే7 : 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

2వ పేజీలో...




2వ పేజీలో...

## ఆపరేషన్ సిందూర్ విజయవంతం

- 'ఆపరేషన్ సిందూర్' పై కేబినెట్‌కు వివరించిన ప్రధాని మోదీ
- సరిహద్దు ఆవల 9 ఉగ్రవాద శిబిరాలపై భారత దళాల దాడులు
- పహల్గామ్ దాడికి ప్రతీకారంగా, ఉగ్ర నిర్మూలన లక్ష్యంగా చర్య
- ప్రణాళిక ప్రకారమే ఆపరేషన్, తప్పులు లేవన్న ప్రధాని

ఢిల్లీ,: భారత రక్షణ దళాలు చేపట్టిన "ఆపరేషన్ సిందూర్" వివరాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం కేంద్ర కేబినెట్‌కు తెలియజేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా బుధవారం తెల్లవారుజామున సరిహద్దు అవతల ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత దళాలు లక్షిత దాడులు నిర్వహించాయి. ఈ దాడులు ముందుగా నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారమే, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా విజయవంతంగా పూర్తయ్యాయని ప్రధాని కేబినెట్‌కు తెలిపారు.



## అంతం కాదిది.. ఆరంభం మాత్రమే

**అసలు సినిమా ముందుంది**

**ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,మే7 : అంతం కాదిది ఆరంభం అని భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమా అప్పుడే అయిపోలేదు..ఇంకా ఉంది' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్ర స్థావరాలపై దాడిని ఉద్దేశిస్తూ..మాజీ చీఫ్‌ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ శంకర్ రాయ్ చౌదరి కూడా స్పందించారు. ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడిని అద్భుతమైన ప్రణాళికతో కూడిన గొప్ప ఆపరేషన్‌గా ప్రశంసించారు. ఈ దాడులను భారత్ ఆపకూడదని.. కొనసాగించాలని సూచించారు. ఇది యుద్ధం లాంటి పరిస్థితి కాదని.. ఇప్పటికే ఇరుదేశాల మధ్య అప్రకటిత యుద్ధం కొనసాగుతోందని అన్నారు.



## పేదవాడి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం..

2వ పేజీలో...

వాజేడు, మే 7 : ప్రతి పేదవాడి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ న్యాయం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ములుగు జిల్లా వాజేడు మండలంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఆయన బహిరంగ సభలో మాట్లాడుతూ.. పేదవాడి కల పేదవాడి కొడుకు, బిడ్డ కల నెరవేర్చాలని అది ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమని, మీ అందరి దీవెనలతో తెలంగాణ రాష్ట్రంలో ఇందరమ్మ ప్రభుత్వం వచ్చిన ఈ 15, 16 నెలల్లో ఈ కార్యక్రమంలో ఎక్కడా చిన్న ఇబ్బంది, తప్పు జరగవద్దని,...

మంత్రి పొంగులేటి





2వ పేజీలో...

## తృటిలో తప్పించుకున్న మసూద్ అజహర్

- ఆయన కుటుంబంలోని 10 మంది హతం
- నలుగురు ముఖ్య అనుచరులు కూడా మరణం
- దాడి సమయంలో భవనం లేని మసూద్
- ఈ దాడికి ప్రతీకారం తీర్చుకుంటానంటూ శపథం
- మోదీని, భారత్ ను సర్వనాశనం చేస్తానంటూ బహిరంగ లేఖ ..




## అందాల పోటీలకు భాగ్యనగరం ముస్తాబు

2వ పేజీలో...



హైదరాబాద్, మే 7, : మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ రెడీ అయింది. ప్రపంచ సుందరీమణులు ఒక్కొక్కరుగా హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రస్తుతం సందడిగా మారింది, వివిధ దేశాల నుంచి అందాల పోటీదారులు ఇక్కడ దిగుతున్నారు. విదేశీ ప్రతినిధులకు తెలంగాణ సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికేందుకు రాష్ట్ర పర్యాటక శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. విమానాశ్రయంలో ప్రత్యేక లాంజ్‌లు, సమాచారం అందించేందుకు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయబడ్డాయి.



## ఆపరేషన్ సిందూర్ మీడియా సమావేశంలో ఇద్దరు మహిళా ఆఫీసర్లు..

### ఎవరీ వ్యోమికా సింగ్, సోఫియా ఖురేషి?

న్యూఢిల్లీ: పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన ఆపరేషన్ సిందూర్ గురించి భారత సర్కారు మీడియాకు వెల్లడించింది. ఆ మీడియా సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రితో పాటు ఇద్దరు మహిళా ఆఫీసర్లు పాల్గొన్నారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో పాటు కల్నల్ సోఫియా ఖురేషి ఆ ఆపరేషన్ గురించి వివరించారు. ఇద్దరు మహిళా ఆఫీసర్లతో మీడియా సమావేశాన్ని నిర్వహించి మహిళా శక్తిని ఇండియా చాటింది. ఆపరేషన్‌కు సిందూర్ అని పేరు పెట్టడంలో నిగూఢ అర్థం దాగి ఉన్నది. పెహల్గామ్ ఉగ్రదాడిలో భర్తలు కోల్పోయిన మహిళలు తమ సిందూరాన్ని కోల్పోయారు.

జననినాదం

# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం



భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్, హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్

మొదటిపేజీ తరువాయి...

వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉ ందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు- సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ- సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్‌లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# అందాల పోటీలకు భాగ్యనగరం ముస్తాబు

మొదటిపేజీ తరువాయి...

తెలంగాణ పర్యాటక ప్రాంతాలు, సంస్కృతి, ప్రత్యేక చిహ్నాలతో కూడిన స్వాగత తోరణాలు ప్రయాణికులను ఆకట్టుకుంటున్నాయి.. అటు.. మిస్ వరల్డ్ పోటీలపై అధికార, విపక్షాల మధ్య మాటలయుద్ధం కాక రేపుతోంది. ఈ క్రమంలో.. మంత్రి జూపల్లి కృష్ణారావు విపక్షాల విమర్శలపై స్పందించారు. తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించేందుకే మిస్ వరల్డ్ పోటీలు.. అంటూ.. అందాల పోటీలపై విపక్షాల కామెంట్స్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు కౌంటర్ ఇచ్చారు. పెట్టుబడుల సంగతి ఎలా ఉన్నా.. హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల సందడి మాత్రం షురూ అయింది. మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇచ్చేందుకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఇప్పటికే సుమారు 90 మంది పోటీదారులు హైదరాబాద్ చేరుకున్నారు. వారిలో మిస్ బ్రెజిల్ జెస్సికా స్కాండుజ్ పెడ్రోసో, మిస్ సౌత్ ఆఫ్రికా జోయాలిజే జాన్సన్‌వాన్ రెన్స్‌బర్గ్ వంటి వారు ఉన్నారు. పర్యాటక శాఖ అధికారులు వీరికి విమానాశ్రయంలో సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, అనంతరం వారిని బస ఏర్పాటు చేసిన హోటళ్లకు తరలించారు. ఈ మిస్ వరల్డ్ పోటీల్లో పాకిస్తాన్ కూడా ప్రాతినిధ్యం వహిస్తోంది. మిస్ పాకిస్తాన్ కూడా ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్నట్లు సమాచారం. ప్రపంచ సుందరీమణులతో హైదరాబాద్ కళకళలాడుతోంది, అంతర్జాతీయ స్థాయిలో నగరం ప్రతిష్టను పెంచే ఈవెంట్‌కు అంతా సిద్ధమైంది. ఈ నెల 10న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానుండగా.. 31న హైటెక్స్‌లో గ్రాండ్ ఫినాలేతో ముగియనున్నాయి. అదే రోజు విజేతను ప్రకటిస్తారు. జూన్ 2న జరిగే తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకల్లో మిస్ వరల్డ్‌గా నిలిచిన సుందరీమణి పాల్గొంటారు. ఈ పోటీలకు 116 దేశాలకు చెందిన పోటీదారులు హాజరుకానున్నారు. దాంతో.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి హైదరాబాద్ హైటెక్స్ వరకూ బ్యానర్లు, కటౌట్లు




కళకళలాడిపోతున్నాయి. మిస్ వరల్డ్ పోటీలో పాల్గొనేందుకు ప్రపంచ సుందరీమణులు ఒక్కొక్కరుగా హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. ఈ క్రమంలోనే.. మిస్ ఇండియా నందిని గుప్తా, మిస్ మెక్సికో సెర్వాన్‌టెస్, మిస్ బ్రెజిల్ జెస్సికా స్కాండుజ్, మిస్ సౌత్ ఆఫ్రికా జోయాలిజే సహా దాదాపు 90 మందికిపైగా పోటీదారులు హైదరాబాద్‌లో అడుగు పెట్టారు. వారికి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో పర్యాటక శాఖ అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, ఆ తర్వాత అక్కడి నుంచి హైదరాబాద్‌లోని ప్రముఖ హోటల్స్‌కు తరలించారు. మిస్ వరల్డ్ పోటీలకు హాజరయ్యే టీమ్‌లు బస చేసేందుకు హైదరాబాద్‌లోని ప్రముఖ హోటల్స్‌లో ఏర్పాట్లు చేశారు. మిస్ వరల్డ్ పోటీలకు సంబంధించి ఏర్పాట్లను టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా.. మంత్రి జూపల్లిని మిస్ ఇండియా, మిస్ మెక్సికో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇదిలావుంటే.. మిస్ వరల్డ్ పోటీలపై రాజకీయంగా దుమారం రేగుతోంది. అకాల వర్షాలతో అన్నదాత ఆగమవుతుంటే వారి గోడు పట్టదా అంటూ రేవంత్ ప్రభుత్వంపై విపక్షాలు మండిపడుతున్నాయి. అటు.. కశ్మీర్‌లో కల్లోలం చెలరేగితే అందాల పోటీలు నిర్వహిస్తారా అని హిందూ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అలాగే.. అందాల పోటీలను వ్యతిరేకిస్తూ మహిళా సంఘాలు ర్యాలీలు తీస్తున్నాయి.

# త్రుటిలో తప్పించుకున్న మసూద్ అజహర్

మొదటిపేజీ తరువాయి...

న్యూ ఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్ దాడిలో జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజహర్ బహావల్ పూర్ త్రుటి తప్పించుకున్నాడు.. అయితే జైషే మహమ్మద్ స్థావరం నామరేపల్లేకుండా పోయింది. వైమానిక దాడి తర్వాత, ముజఫరాబాద్‌లోని హాఫీజ్ లష్కర్ ఉగ్రవాద స్థావరంలో భయాందోళనలు నెలకున్నాయి. అక్కడి నుంచి మృతదేహాలను వెలికి తీస్తున్నారు. ఉగ్రవాదంపై భారతదేశం జరిపిన సైనిక చర్యలో పాకిస్తాన్ ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబం నాశనమైంది. భారత వైమానిక దాడిలో, జైషే మహ్మద్ ఉగ్రవాది అజార్ కుటుంబానికి చెందిన 10 మంది సభ్యులు మరణించగా, నలుగురు అనుచరులు కూడా మరణించారు. మృతుల్లో జైషే చీఫ్ మసూద్ అజహర్ సోదరి, బావ, మేనల్లుడు ఉన్నారు. దాడి జరిగిన సమయంలో మసూద్ వేరే ప్రాంతంలో ఉండటంతో బతికిబయటపడ్డాడు.. ఈ దాడి జరిగిన తర్వాత జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజహర్ ఓ లేఖను విడుదల చేశారు. ఇక, భారత



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై విషం కక్కుతూ లేఖను మసూద్ విడుదల చేశారు. ప్రధాని మోడీ అన్ని రకాల యుద్ధ నియామాలు ఉల్లంఘించారు అని తీవ్రంగా మండిపడ్డారు. నాకు భయం లేదు, నిరాశ లేదు, విచారం లేదంటూ ఆ లేఖలో పేర్కొన్నాడు. అయితే, ప్రధాని మోడీని, భారతదేశాన్ని నాశనం చేస్తానంటూ హెచ్చరించారు. భారత్ పై త్వరలోనే ప్రతీకారం తీర్చుకోవడానికి ప్లాన్ చేస్తానంటూ మసూద్ అజహర్ లేఖలో ప్రస్తావించారు.

# హనుమాన్ లంకా దహనం చేసినట్లే.. మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసింది : రాజ్‌నాథ్ సింగ్

ఢిల్లీ,:హనుమాన్ లంకా దహనం చేసినట్లే.. మన సైన్యం ఉ గ్రవాదులపై దాడి చేసిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాక్‌లోని ఉ గ్రదాడుల శిబిరాలపై భారత్ బుధవారం వేకువ జామున దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 50 బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సైనికులు రాత్రి అద్భుత పరాక్రమం ప్రదర్శించారన్నారు. మన సైనికులు రాత్రి ఒక చరిత్ర సృష్టించారన్నారు. సాధారణ పౌరులకు ఎలాంటి సిబ్బంది లేకుండా దాడులు చేశారన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్తిసన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్నారు.

# ఆపరేషన్ సింధూర్ పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందన



హైదరాబాద్: మాజీ మఖ్యమంత్రి కేసీఆర్ ఆపరేషన్ సింధూర్ పై స్పందించారు. భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా గర్వపడుతున్నా. ఉగ్రవాదం, ఉన్మాదం ఏ రూపంలో వున్నా.. ఏ దేశంలో వున్నా.. ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే. ఉగ్రవాదం అంతం కావాల్సిందే.. ఈ విషయంలో పాజిటి వ్గా ఆలోచించే ప్రపంచ శక్తులు ఏకమవ్వాలి. ఉగ్రవాదాన్ని పూర్తిగా అంతమొందిస్తేనే.. శాంతి సామరస్యాలు నెలకొంటాయి. భారత సైన్యం ఎంత విరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా ఉండాలి. దేశరక్షణలో మేము ఎవరికీ తీసిపోము అన్నట్టుగా.. వారికి శక్తి సామర్థ్యాలు ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# ఉగ్రస్థావరాలను గుర్తించడంలో కీలక భూమిక

## తెరవెనక పనిచేసిన ఎన్‌టిఆర్‌వో సంస్థ అది ఇచ్చిన ఖచ్చిత సమాచారంతోనే దాడులు

న్యూఢిల్లీ,మే7 : పహల్గామ్‌కు భారత సైన్యం ప్రతీకారం తీర్చుకున్న వేళ లక్ష్యాన్ని ఖచ్చితంగా గుర్తించడంలో కీలక పాత్ర ఎవరన్నది చర్చ సాగుతోంది. ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక ఉన్న ఏజెన్సీ ఏంటి? అనే విషయాలపై చర్చ సాగుతోంది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ఇండియన్ ఆర్మీ నేలమట్టం చేసింది. దాడిలో సుమారు 30 మంది ఉగ్రవాదులను మట్టు బెట్టింది. బుధవారం తెల్లవారుజామున భారత సాయుధ దళాలు బహవల్‌పూర్‌లోని జైష్-ఎ- మొహమ్మద్ బలమైన స్థావరం, మురిద్కేలోని లష్కరే-ఎ-తోయిబా స్థావరంతో సహా తొమ్మిది ఉగ్రవాద లక్ష్యాలపై క్షిపణి దాడులు నిర్వహించాయి. అయితే, పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు దాక్కున్న ప్రదేశాలను భారతదేశం ఎలా ట్రాక్ చేసిందన్న ప్రశ్న ఉదయిస్తోంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లో దాక్కున్న ఉగ్రవాదులను జాతీయ సాంకేతిక పరిశోధన సంస్థ ఎన్‌టిఆర్‌ఓ గుర్తించింది. వారి స్థానాల గురించి నిఘా సమాచారాన్ని అందించింది. భారత దాడుల్లో అనేక మంది అగ్ర ఉగ్రవాద కమాండర్లు మరణించి ఉ ండవచ్చని భారత సైన్యం అంచనా వేస్తోంది. ఎన్‌టిఆర్‌వో అనేది 2004లో స్థాపించబడిన భారతదేశ సాంకేతిక నిఘా సంస్థ. ఇది జాతీయ భద్రతా సలహాదారు, ప్రధాన మంత్రి కార్యాలయం కింద పనిచేస్తుంది. అధునాతన సాంకేతిక నిఘాను సేకరించడం, భారతదేశ జాతీయ భద్రతను కాపాడటంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా ఉగ్రవాదం, సైబర్ బెదిరింపులు, సరిహద్దు ముప్పులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కిక్ష అత్యాధునిక సాంకేతికత పరికరాలను ఉపయోగించడం వలన ఉగ్రవాదులను ట్రాక్ చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది.

# ఆపరేషన్ సిందూర్ విజయవంతం

మొదటిపేజీ తరువాయి...

ఏప్రిల్ 22న పహల్గామ్‌లో 26 మంది పౌరుల మృతికి కారణమైన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా ఈ సైనిక చర్య చేపట్టినట్లు ప్రధాని వివరించారు. భారత త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్) అత్యంత సమన్వయంతో ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయని, సాయుధ బలగాల వృత్తి నైపుణ్యం, దేశ భద్రత పట్ల వారి నిబద్ధత ప్రశంసనీయమని మోదీ కొనియాడినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదంపై పోరులో ప్రధాని నాయకత్వానికి, సైన్యానికి కేబినెట్ మంత్రులు ఏకగ్రీవంగా మద్దతు పలికారు. "ఆపరేషన్ సిందూర్" అనే సంకేత నామంతో జరిగిన ఈ దాడులను ప్రధాని మోదీ స్వయంగా పర్యవేక్షించారు. పహల్గామ్ దాడిలో భర్తలను కోల్పోయిన మహిళలకు నివాళిగా ఈ ఆపరేషన్‌కు ఆ పేరు పెట్టినట్లు తెలిసింది. బుధవారం విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రితో కలిసి భారత సాయుధ దళాలకు చెందిన ఇద్దరు మహిళా అధికారులు, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. బుధవారం తెల్లవారుజామున 1:05 నుంచి 1:30 గంటల మధ్య విశ్వసనీయ నిఘా సమాచారం ఆధారంగా ఈ దాడులు జరిపినట్లు వారు వెల్లడించారు. సరిహద్దు ఆవలి ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఉగ్రవాదులను ప్రవేశపెట్టే లాంచ్‌ప్యాడ్‌లు, శిక్షణా కేంద్రాలను ధ్వంసం చేయడమే ఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు.

# ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటన రద్దు

మొదటిపేజీ తరువాయి...

ఈ ఘటనపై దేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. దాయాది దేశంపై ప్రతీకారం తీర్చుకోవాలంటూ డిమాండ్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో పెహల్‌గామ్‌లో ఉగ్రదాడి జరిగిన 15 రోజులకు భారత్ ప్రతీకార చర్యకు దిగింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాయాదిదేశంపై మెరుపు దాడులు చేసింది. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ విరుచుకుపడింది. పాక్ ఆర్మీ, పౌరులకు ఎలాంటి నష్టం కలగకుండా ఉగ్రస్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇప్పటివరకు అక్కడ 80 మంది వరకు ఉగ్రవాదులు మృతి చెందినట్లు వార్తలొస్తున్నాయి. జైషే మహమ్మద్, మురిద్కే లష్కరే తోయిబా క్యాంపుల్లోనే అత్యధిక మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు తెలుస్తోంది.

# అంతం కాదిది..ఆరంభం మాత్రమే

మొదటిపేజీ తరువాయి...

దాడుల సమయంలో మాజీ ఆర్మీ చీఫ్‌ల నుంచి ఈతరహా స్పందన రావడం గమనార్హం. పాకిస్థాన్, పీఓకేలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారత్ పెద్దఎత్తున విరుచుకుపడింది. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్ర పన్నినట్లు- భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టి.. 'ఆపరేషన్ సిందూర్ ' విజయవంతంగా నిర్వహించినట్లు- సైన్యం ప్రకటించింది. ఈ మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను కేంద్ర రక్షణ, విదేశాంగ శాఖ మీడియాకు వెల్లడించింది. భారత ప్రభుత్వం ప్రకటన అనంతరం ఇండియన్ ఆర్మీ స్పందించింది. 'న్యాయం జరిగింది' అని ఎక్స్‌లో పోస్టు చేసింది. తాజాగా ఈ విషయంపై కేంద్రం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ విలేకరులతో మాట్లాడారు.

# కళ్లకు గంతలు కట్టుకుని సీహెచ్ వోల దీక్ష

అమలాపురం: అమలాపురం కలెక్టర్ కార్యాలయం ఎదుట సి హెచ్ ఓ లు కళ్ళకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన దీక్షకు దిగారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో పది రోజులుగా హెల్త్ ఆఫీసర్ల ఆందోళన కొనసాగుతోంది. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ కళ్ళకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన దీక్షకు దిగారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు. ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగులతో సమానంగా 23% శాతం వేతన సవరణ జరపాలని డిమాండ్ చేసారు. క్లినిక్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించి , నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలని కోరుతూ ఆందోళనకు దిగారు. గత పది రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యర్థం చేసారు. ఇప్పటికైనా అధికారులు సంఘ నాయకులతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. వేతన సవరణ అంశం , పెండింగ్ బకాయిలు , 6 సంవత్సరాలుగా ఒక్క రూపాయి వేతనం పెరగక పోగా రెండు సంవత్సరాలుగా ఉన్న బకాయిలు కోసం, ఇన్సెంటివ్స్ విషయంలో కూడా ఉన్న అపోహలు తీసివేసి కేవలం సి హెచ్ ఓ చేసే పని ఆధారంగానే ప్రోత్సాహకాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఇప్పటికైనా మా ఆవేదన పట్టించుకొని పరిష్కరించాలని అన్నారు.

# ఆపరేషన్ సిందూర్ మీడియా సమావేశంలో ఇద్దరు మహిళా ఆఫీసర్లు..

మొదటిపేజీ తరువాయి...

ఆ మహిళలను గౌరవిస్తున్న రీతిలో సిందూర్ అనే పేరు పెట్టారు. విశ్వసనీయమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేశామని, ఆ ఉగ్రవాదులు సీమాంతర ఉ గ్రవాదానికి పాల్పడ్డారని, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ మిలిటరీ కేంద్రాలను టార్గెట్ చేయలేదని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు. మొత్తం 9 ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేసినట్లు ఆమె పేర్కొన్నారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మాట్లాడుతూ.. ప్రతిదాడి అంశంలో భారత్ నిగ్రహాన్ని ప్రదర్శించిందని, పాకిస్థాన్ కవ్వింపు చర్యలను ధీటుగా ఎదుర్కొనేందుకు సమాయత్తం అయి ఉన్నామని తెలిపారు. వింగ్ కమాండ్ వ్యోమికా సింగ్.. భారతీయ వైమానిక దళంలో హెలికాప్టర్ పైలెట్. నేషనల్ క్యాడెట్ కార్ప్స్‌లో ఆమె చేశారు. ఇంజినీరింగ్ చదివారు. 2019, డిసెంబర్ 18వ తేదీన ఫ్లయింగ్ బ్రాంచ్‌లో పర్మనెంట్ కమిషన్‌లో చేరారు. కల్నల్ సోఫియా ఖురేషి.. ఇండియన్ ఆర్మీ కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌లో ఉన్నత అధికారి. భారతీయ సైన్యంలో ఓ ఆర్మీ కాంటింజెంట్‌కు నాయకత్వం వహిస్తున్న తొలి మహిళా ఆఫీసర్‌గా ఉన్నారు.

# పేదవాడి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం..

మొదటిపేజీ తరువాయి...

పేదవాడి ముఖంలో ఆనందం చూడాలని, పేదవాడి చిరకాల కోరిక ఒక చిన్న ఇల్లు నిర్మించే దాంట్లో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువస్తుందన్నారు. 4వేల మంది యువతకు నాలుగు నుంచి ఐదు లక్షల రూపాయలు ఇచ్చే కార్యక్రమానికి జూన్ 2వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 6వేల కోట్ల రూపాయలు పేదవాళ్లకి మన ఇందిరమ్మ ప్రభుత్వం ఇస్తుందన్నారు. అద్భుతమైన రెసిడెన్షియల్ స్కూల్ కట్టే కార్యక్రమాన్ని కూడా మన ఇందిరమ్మ ప్రభుత్వం చేపట్టిందన్నారు. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో 20లక్షల ఇల్లు కట్టించాలన్నారు. ప్రభుత్వం ఆలోచనలో ప్రతి గ్రామంలో, ప్రతి మండలంలో, ప్రతి నియోజకవర్గంలో అర్హులైన పేదవాళ్లు ఏ పార్టీలో ఉన్నా పర్వాలేదన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి విచ్చేసిన మీ అందరికీ మనస్ఫూర్తిగా మీ శ్రీనన్నగా అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర్, ములుగు జిల్లా ఎస్పీ శబరిష్, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, ఎంపీఓ శ్రీకాంత్ తహసీల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం..: ములుగు జిల్లా వాజేడు మండలంలో తొలిసారిగా పర్యటించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. పూలబొకే, శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ బాబు రాజు, సొసైటీ అధ్యక్షులు ఎగ్గడి అంజయ్య, ఉ పాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు, కాకర్లపూడి కళ్యాణ్, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన ధాన్యం సేకరణ

**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి07:** జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 219 కేంద్రాలు ద్వారా 6 వేల 322 మంది రైతుల వద్ద నుండి 50 వేల 707 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 32 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 355 లారీల ద్వారా 3 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కరీంనగర్లని 58 మిల్లులకు, జిల్లాలోని 16మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 3 కోట్ల రూపాయల నుండి 5 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్., గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.

# వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు క్రీడా కిట్లు పంపిణీ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి07:** వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు క్రీడ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని, క్రీడాకారులు ఈ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా క్రీడా యువజన సేవల శాఖాధికారి కీర్తి రాజ్ వీరు తో కలిసి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు అందించిన క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సందర్భంగా ప్రత్యేక క్రీడా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా సెంటర్ బాక్సింగ్ కోచ్ చిలువేరు రాజేష్, ఫుట్బాల్, వాలీబాల్, కరాటే శిక్షకులు వనిత, పున్నం చందు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సమాజ సేవలో నిమగ్నమవ్వాలి



**చిరు ధాన్యాలను పండించాలి**
**సంస్కృతి - సంప్రదాయాలను కాపాడుకోవాలి**
**ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**

**జననినాదం,ఉట్నూర్ 07:** సమాజ హితం కోసం నిరంతరం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,అప్పుడే సమాజంలో మార్పులు సంభవిస్తాయని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం ఉట్నూర్ మండలంలోని కన్నాపూర్ గ్రామంలో అర్పీజీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మారుమూల ఆదివాసీ గ్రామంలో శుద్ధనిటి ఆర్ఓ ప్లాంట్ ను ఏర్పాటు అభినందనీయమని అన్నారు.ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మన పూర్వీకులు పండించిన చిరు ధాన్యాలను,పంటలను పండించాలన్నారు.సేంద్రీయ ఎరువులనే వాడాలన్నారు.సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూనే భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని పేర్కొన్నారు.రసాయనాల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ వ్యవసాయం దృష్టి సారించాలన్నారు.సమాజ హితం కోసం పాటుపడాలని అన్నారు.యువతి,యువకులు ఉన్నత చదువులు చదువుకుని గొప్ప స్థాయికి ఎదగాలని సూచించారు.ప్రతి ఒక్కరూ చదువునే ఆయుధంగా చేసుకొని,ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుద్మేత విశ్వనాథ్ రావు,ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇక్బాల్,గ్రామ పటేల్, ఆర్పీజీ స్వచ్ఛంద సంస్థ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి

**పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి ప్రతిఫలాలు అందుతాయి**

**రాజ్యాంగ సంరక్షణకై కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు పోరాడుతుంది**

**రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ప్రొఫెసర్ రియాజ్**



**జననినాదం,తిర్యాణి 07:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ప్రొఫెసర్ రియాజ్ అన్నారు.తిర్యాణి మండల కేంద్రంలోని మండల అధ్యక్షులు చిత్తారి సాగర్ నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన సంవిధాన్ బచావో ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారితోపాటు పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, అదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క, మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు, జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ వారితో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా వారికి మండల అధ్యక్షులు చిత్తారి సాగర్ కాంగ్రెస్ శ్రేణులు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం మండలంలోని వివిధ సమస్యలను కార్యకర్తలతో అడిగి తెలుసుకున్నారు. మండల కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగాన్ని మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా అంబేద్కర్ ఆశయాలను నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతో బిజెపి ప్రభుత్వం దుష్ప్రచారం సృష్టిస్తుందని దానికి దీటుగా ప్రతి ఒక్క కార్యకర్త సమాధానం తెలిపే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు ప్రతిఫలాలు దక్కుతుందని అన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి ఒక నికార్సైన కార్యకర్తల తమకు ఎల్లప్పుడూ పనిచేస్తానని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో 29 గ్రామపంచాయతీలలోని సర్పంచులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సర్పంచ్ల గెలుపు కు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేసి గ్రామ పంచాయతీ అభివృద్ధిలో తోడ్పడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, బల్లం శంకర్, యూత్ మండల అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్, యూత్ ఉపాధ్యక్షులు రాయి సీడం వినోద్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడిగేల అమర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మేడిశెట్టి శంకర్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ బక్కెనపల్లి సాయికిరణ్, ఆత్రం వినోద్ మోతిరామ్, మాజీ సర్పంచ్ కురిసెంగ దేవ్, కురిసేంగ బాధిరావు, తుమరం గోపాల్, సీడం జగన్నాథరావు, వెడ్మా శంకర్, గుండం రారాజు, సైదాన్ లచ్చన్న, అశోక్, చాకటి జగన్, బుద్దే విజయ్, చిన్నయ్య, పులి కొమురయ్య అమెరిశెట్టి గట్టయ్య, పనస సంతోష్ ఎదుల భీమయ్య, ఆత్రం వెంకట్రావు బోర్లకుంట యువరాజ్, చిత్తారి రాజేశం, అర్క సోము, సింగారపు బాపు, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# గీత కార్మికులను ఆదుకునే బాధ్యత మాదే

**పెద్దపెల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్**



**జననినాదం,తిర్యాణి 07:**గీత కార్మికులను ఆదుకున్న బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం దేనని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్ అన్నారు. తిర్యాణి మండల కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశానికి రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ తో కలిసి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని గౌడ కులస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. ముందుగా మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిర్యాణి మండల గౌడ కులస్తులు వారికి శాలువలతో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ కులస్తులను ఆదుకునే బాధ్యత తమపై ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులకు కాటమయ్య కిట్టుతో గౌడ కులస్తులను ఆదుకునే ప్రక్రియను చేపట్టినట్టు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తా గౌడ కులస్తుల సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడ కులస్తులందరికీ కాటమయ్య కిట్టు తో పాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అనిల్ గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మార్క శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బమ్మ గోని శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, మండల అధ్యక్షులు జుంగోని అశోక్ గౌడ్, యూత్ అధ్యక్షులు బంగోని సాగర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు పెరుమండ్ల లచ్చ గౌడ్, సభ్యులు గుర్రపు బాప గౌడ్, పెరుమాండ్ల బాలేష్ గౌడ్, గున్నాల శ్రీనివాస్ గౌడ్, గున్నాల నారాయణ గౌడ్, యూత్ సభ్యులు గుర్రపు సాగర్ గౌడ్, తీగల సాయిరాం గౌడ్, పడాల రాజశేఖర్ గౌడ్, బహుజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భావే మహినా(మాసం) ఆదివాసులకు పవిత్రమైనది

**ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బోజ్జు పటేల్**



**జననినాదం,ఉట్నూర్ 07:** ఆదివాసులు అత్యంత భక్తి శ్రద్ధలతో భావే మహినా (మాసం)ను నిర్వహించడం తరతరాలుగా వస్తున్న ఆచారమని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.ఉట్నూర్ మండలంలోని కల్లూరుగూడ గ్రామంలో భావే మహినా (మాసం) సందర్భంగా ఆప్టేకర్ ఆత్రం వారి పూజ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఆదివాసీలకు పుస్ మహిన(పుష్యమాసం), భావే మహిన(మాసం) చాలా పవిత్రమైనవని తెలిపారు. ఇతరుల కంటే భిన్నంగా ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు ఉంటాయని, ప్రకృతినే దైవంగా భావించి పూజలు నిర్వహించడం తరతరాలుగా వస్తున్న ఆచారమని అన్నారు.ప్రతి ఒక్కరు సంస్కకృతి – సంప్రదాయాలను కాపాడుతూనే, భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆప్టేకర్ ఆత్రం పరివార్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో దొంగతనం చేసిన దొంగల అరెస్టు



జన నినాదం, కాగజ్ నగర్ 07:కాగజ్ నగర్ పరిధిలోని మూడు దేవాలయాల్లో జరిగిన దొంగతనాలు కేసును చేధించి నిందితులను అరెస్ట్ చేసినట్లు కాగజనగర్ రూరల్ పోలీసులు తెలిపారు. నిందితులు:1. త్రిదండపాణి అనిల్ కుమార్ (26) కూలీ, హనుమంతునిపేట, పెద్దపల్లి 2. పైడి అజయ్ (23) మెకానిక్, రాంపల్లి, పెద్దపల్లి (పరారీలో ఉన్నాడు) 3. బాణాల లక్ష్మణ్ (42) – జువెల్లరీ షాప్, పెద్దపల్లి దొంగతనానికి ఉపయోగించిన విధానం: 2025 మే 2న రాత్రి పెద్దపల్లి నుండి కాగజ్ నగర్ చేరుకుని, బోర్లకుంట, భటపల్లి, కాఘజనగర్ టౌన్ లోని మూడు హనుమాన్ దేవాలయాల్లో తాళాలు పగలగొట్టి వెండి కిరీటాలు, మకుటాలు, హారాలు, నామాలు, బంగారు పుస్తెలతాడు తదితర విలువైన వస్తువులు చోరీ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం వీటిని బాణాల లక్ష్మణ్కి అమ్మి రూ.2 లక్షలు తీసుకున్నారు.నిందితుడు అనిల్ కుమార్ పై పాత కేసులు వెల్గటూర్, రామగిరి, మల్యాల, ధర్మారం, వీణవంక, సుల్తానాబాద్, పోతకపల్లి, వేములవాడ, పెద్దపల్లి పోలీస్ స్టేషన్లలో మొత్తం 15 కేసులు నమోదయ్యాయి.ప్రస్తుత కేసులు దహేగాం, కాగజ్నగర్ రూరల్, కాఘజనగర్ టౌన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి.పోలీసుల అభినందనలు:ఈ కేసు ఛేదనలో భాగస్వామ్యమైన కాఘజనగర్ రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ సందీప్ కుమార్, పీఎస్ఐ సర్తాజ్ పాషాను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ రామానుజం అభినందించారు.పోలీసుల సూచనలు: వేసవి కాలంలో అప్రమత్తంగా ఉండాలి. ఇంట్లో నగలు, నగదు బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలి. ఇంటికి తాళాలు వేసి ఊరికి వెళ్లేటప్పుడు పోలీసులకు లేదా పక్క వారికి తెలియజేయాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 కి కాల్ చేయాలి.

## నాలుగు క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు




**జననినాదం,బెజ్జూర్ 07:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు పెంచికల్పేట్ మండలం లో నకిలీ పత్తి విత్తనాలు సరఫరా అవుతున్నాయన్న పక్కా సమాచారం మేరకు బుధవారం టాస్క్ ఫోర్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో 4క్వింటళ్ళ ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలను పట్టు కున్నట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణ ప్రతాప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పెంచికల్పేట్ మండల శివారులో నకిలీ బీటీ పత్తి విత్తనాలు వివిధ జిల్లాల నుండి తెచ్చి సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాయన్న నమ్మదగిన సమాచారం మేరకు, పెంచికల్పేట్ శివారులోని బ్రిడ్జ్ వద్ద దాడులు చేసి, రెండు వాహనాలలో నలుగురు వ్యక్తులు నకిలి పత్తి విత్తనాలు తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ కేసులో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ ఉపాధ్యాయుడు. ఉషా సుబ్బారావు, కర్నూలు జిల్లా ఆత్మకూరుకు చెందిన పలమరి సురేష్, భీమినీ మండలం దుబ్బగూడెం కు చెందిన రాచకొండ నగేష్, మంచిర్యాల జిల్లా సోమ గూడెంకు చెందిన ఇనుముల రవి వద్ద నాలుగు క్వింటాళ్లు నకిలీ బిటి విత్తనాలు పట్టుకొనిలపై కేసు నమోదు చేసినట్లు సీఐ రానా ప్రతాప్ తెలిపారు. వీటి విలువ రూ. 12 లక్షలు ఉంటుందని తెలిపారు. రెండు వాహనాలు బ్రీజా కారు, ఎర్టిగా వాహనం సీజ్ చేసి పోలీస్ స్టేషన్లో ఉపయోగించినట్లు తెలిపారు. అమాయక రైతులను మోసం చేసి వారిని జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు అమ్మే వారి కటినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీఐ వెంట, ఎస్సై వెంకటేష్, కానిస్టేబుల్లు మధు, పి రమేష్ మహమూద్, హోంగార్డ్ శేఖర్ స్పెషల్ పార్టీ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## పదిలో టాపర్ గా నిలిచిన విద్యార్థినికి కలెక్టర్ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే సన్మానం.



**జననినాదం, జైనూర్, మే07:** పదో తరగతి పరీక్షల్లో ఇటీవల ఫలితాలు వెలబడగా ఈ ఫలితాల్లో జైనూర్ మండలంలోని రాసిమెట్ట బాలికల ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన సీడం అపర్ణ (547 )మార్కులు సాధించి జిల్లా టాపర్ గా నిలవడంతో ఆ విద్యార్థిని తల్లిదండ్రులను అసిఫాబాద్ కు పిలిపించుకొని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఎమ్మెల్సీ దండే విట్టల్ ఆధ్వర్యంలో విద్యార్థినికి తల్లిదండ్రులకు సన్మానం చేశారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని తల్లిదండ్రులను కలెక్టర్ ఎమ్మెల్సీ అభినందించారు. అంతకుముందు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ తన నివాసంలో ఉత్తమ ఫలితాలు సాధించిన అపర్ణకు ఆమె తల్లిదండ్రులకు ఎమ్మెల్యే శాలువలతో సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమాల్లో ఆసిఫాబాద్ గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, రాసిమెట్ట బాలికల ఆశ్రమోన్నత పాఠశాల అనిత గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కులగణన ప్రతిష్టాత్మకం!


## కాంగ్రెస్, బీజేపీ బీసీ జపం

ఢిల్లీ,: 1600సవంత్సరం.. డిసెంబర్ 31వ తేదీన భారతావనిలో ఈస్ట్ ఇండియా కంపెనీ తన పాలన ప్రారంభించింది. తొలి బ్రిటీష్ ఎలిజిబెత్ రాణి నుంచి రాయల్ చార్టర్ యోగాన్ని పొందారు. ఆ తర్వాత 19వ శతాబ్ధంలో బ్రిటీషర్లను తరిమికొట్టే నినాదంతో భారతీయులు ఏకమయ్యారు. మనల్ని విభజించటానికి కులమే ప్రధాన అస్త్రంగా బ్రిటీష్ దొరలు భావించారు. 1931లో కులగణన చేశారు. భారతావనిని కులాల పేరిట విభజించారు. నిమ్నజాతుల పేరిట ఎస్సీ, ఎస్టీ జనాభా లెక్కలు గట్టారు. ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణనతో పాటు కులగణన జరపాలని నిర్ణయం తీసుకున్నారు.

ఇక.. క్విట్ ఇండియా ఉద్యమానికి ఏడాది ముందు 1941లో కులగణన జరిగినప్పటికీ ఆ వివరాలు బయటకు వెల్లడించలేదు. స్వాతంత్ర్యం వచ్చిన 78 ఏళ్ల తర్వాత తొలిసారి కులాల లెక్కలు తేల్చేందుకు ఇప్పుడు మరోసారి అడుగులు పడుతున్నాయి. అప్పుడెందుకు బయటపెట్టలేదంటే..దేశంలో చివరిసారిగా 2011లో జనాభా లెక్కలు సేకరించారు. ఈ జనగణనలో సామాజిక ఆర్థిక కుల గణన నిర్వహించారు. 2016లో ఈ వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచారు. కానీ, కులాల లెక్కల వివరాలను అందులో పెట్టలేదు. 2011లో సేకరించిన సామాజిక, ఆర్థిక కులగణన (సోషియో ఎకనమిక్ కాస్ట్ సెన్సస్ - ఎస్ఈసీసీ)లో భాగంగా సమా చారాన్ని బయటపెట్టలేమని 2022 జులైలో పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సుప్రీంకోర్టులో ఈ విషయంపై విచారణ సమయంలో 2021లో కేంద్రం స్పందించింది. 2011లో చేపట్టిన సామాజిక-ఆర్థిక కులగణ నలో చాలా లోపాలున్నాయి. తప్పులు దొర్లడంతోపాటు ఆ సమాచారం దేనికీ ఉపయోగపడదని కేంద్రం చెప్పింది. 1931జనాభా లెక్కల్లో కులాలసంఖ్య 4,147గా ఉండేది. కానీ, 2011 జనాభా లెక్కల్లో ఈ సంఖ్య 46 లక్షలకుపైనే ఉన్నట్లు కనిపిస్తున్నాయని కేంద్రం తెలిపింది. కులగణనపై ఎందుకు వ్యతిరే కత 1980లలో పరిస్థితులు మారాయి. కులాల ఆధారంగా పుట్టుకొ చ్చిన కొన్ని ప్రాంతీయ పార్టీలు.. కొన్ని రాష్ట్రాల్లో చక్రాలు తిప్పడం మొదలుపెట్టాయి. మరో వైపు రాజకీయాల్లో అగ్రవర్ణాల ఆధిపత్యానికి వ్యతిరేకత ఎదురుకావడం మొదలైంది. దిగువ కులాలకు విద్యా సంస్థలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని ఉద్యమాలు మొదలయ్యాయి. ఇతర వెనుకబడిన తరగతులు(ఓబీసీ)లకు రిజర్వేషన్లు ఇవ్వాలని 1979లో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు ఇచ్చే అంశాలను పరిశీలించేందుకు భారత ప్రభుత్వం మండల్ కమిషన్‌ను ఏర్పాటుచేసింది. 2010లో ఈ కుల గణను చేపట్టాలని చాలా మంది ఎంపీలు కోరడంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దీనికి అంగీకరించింది. అప్పట్లో సేకరించిన కులాల సమాచారాన్ని ప్రభుత్వం బయటపెట్టలేదు. కులగణన ఎవరికి లాభం: మండల్ కమిషన్ అంచనా ప్రకారం దేశంలో బీసీలు 52శాతం ఉంటే బీసీలకు 27శాతం రిజర్వేషన్ ఉంది. ఇక ఓసీల జనాభా చాలా తక్కువ ఉన్నప్పటికీ ఏ సర్వే లేకుండానే నేరుగా ఎస్టీల కంటే ఆర్థికంగా వెనకబడిన వర్గాల కింద10 శాతం రిజర్వేషన్ అమలవుతోందనే విమర్శలున్నాయి. ఏ కులం.. జనం ఏ ప్రాంతంలో ఏ ఆర్థిక స్థితిలో ఉన్నారో తెలిస్తే అప్పుడు దానికి తగ్గట్టు రిజర్వేషన్ల అంశంతో పాటూ సంక్షేమ పథకాల అమల్లోనూ మార్పు ఉంటుందన్నదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

బీహార్ కులగణనతో మొదలు..: దేశంలో అసలు ఏ కులంజనం ఎంత మంది ఉన్నారు? అందులో సంపన్నులు ఎందరు, పేదలు ఎంతమందో తేల్చాలని ప్రతిపక్షాలు కోరితే .. ఈ అంశాలు అసాధ్యమని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. దేశంలో మొదటిసారి బ్రిటిష్ కాలంలో 1931లో కులగణన జరిగింది. జనాభాలో ఏ కులం ఎందరు ఉన్నారనేది అప్పుడే పక్కాగా తేలింది. ఆ లెక్క ప్రస్తుత పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ను కలుపుకుని ఉంటుంది. కానీ, ఆ తర్వాత ఏ ప్రభుత్వమూ కులాల వారీగా జనాభాను లెక్కపెట్టలేదు.

## సీయూఈటీ యూజీ వాయిదా!



న్యూఢిల్లీ : ఈ నెల 8 నుంచి జరగాల్సిన ది కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్(సీయూఈటీ)-యూజీ పరీక్షను వాయిదా వేసే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. పరీక్ష జరిగే తాజా తేదీలను త్వరలో ప్రకటించనున్నట్టు పేర్కొన్నాయి. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించి సీయూఈటీ-యూజీకి ఈ సంవత్సరం 13.5 లక్షల దరఖాస్తులు వచ్చాయి. కంప్యూటర్ బేస్డ్ విధానంలో ఈ పరీక్ష జరగనుంది.

## అందుగూడ లో కార్డెన్ సెర్చ్



జననినాదం,జైనూర్, మే07: నేరాలను అదుపు చేయడానికి కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు జైనూర్ సీఐ రమేష్ అన్నారు. బుధవారం ఉదయం జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అందుగూడ గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ను జై నూర్ సీఐ ఈ. రమేశ్ నేతఅత్వంలో, జైనూర్, లింగాపూర్, కెరమేరి, మండలాల ఎస్సైలు జి. రవికుమార్, అనిల్ కుమార్, ఎస్ఐ మధుకర్, సివిల్ పోలీస్ లు టీజీఎస్పి బఅందంతో కలిసి మొత్తం 40 మంది పోలీస్ సిబ్బంది తో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారంఆపరేషన్ కార్యక్రమంలో60 ఇండ్లలో తనిఖీలు చేసి8 లీటర్ల అక్రమ ఐడి మద్యం స్వాధీనం చేసుకొని 50 లీటర్ల జాగ్రి వాష్ (బెల్లం నీరు) ధ్వంసంచేశారు.అనుమానాస్పద వాహనాల తనిఖీ, వాహన పత్రాలు, నెంబర్ ప్లేట్లు పరిశీలనహెచ్చరిక అక్రమ మద్యం పై కఠిన చర్యలు:అక్రమంగా ఐడి మద్యం తయారీ, నిల్వ, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటమని సిఐ రమేష్ అన్నారు.ఇది శిక్షార్హ నేరం. ఇకపై అలాంటి వ్యక్తులపై అవసఆపరేషన్ అనంతరం గ్రామస్థులకు కౌన్సెలింగ్నిర్వహించారు.రోడ్డు భద్రత, హెల్మెట్, లైసెన్స్ తప్పనిసరిసైబర్ మోసాలపై హెచ్చరికలు ఫేక్ లింకులు, వాహనాలకు చట్టబద్ధమైన పత్రాలు, నెంబర్ ప్లేట్లు ఉండాలని సూచనలుఆపరేషన్ అనంతరం గ్రామంలో ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈ ఆపరేషన్ సందర్భంగా గ్రామ ప్రజలు మంచి సహకారం అందించారని భద్రతా పరిరక్షణ, నేర నివారణ కోసం ఇటువంటి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు పటిష్ఠంగా కొనసాగుతాయని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని అన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల గురించి వెంటనే సమాచారాన్ని సమర్పించాలిని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు గ్రామస్తులు పాల్గోన్నారు.

## నీటి ఎద్దడి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### గ్రామాల్లో పర్యటించి సమస్యల పరిశీలన అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి



**జననినాదం,జైనూర్, మే07:** వేసవి ఎండలు తీవ్రత కారణంగా గ్రామాల్లో నీటి ఎద్దడి నెలకొన్న గ్రామాలపై దఅష్టి సారించాలని వెంటనే నీటి ఎద్దడి సమస్యలను పరిష్కరించాలని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. ఆయన బుధవారం జైనూర్ మండలంలో పర్యటించారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాల్గోని దరఖాస్తులను పరిశీలించారు. రుణాల కోసం చేసుకున్న దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించాలని అర్హులకు రుణాలు అందే విధంగా చూడాలని అన్నారు. అనంతరం మండలంలోని గూడమామడ, కర్ణం గూడ, మాన్కు గూడ బాబుల్ గూడ గ్రామాల్లో సందర్శించి మంచినీటి పథకాలను, ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. నీటి ఎద్దడి సమస్య ఉందని తెలపడంతో సమస్య పరిష్కరించాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి ఎద్దడి గ్రామాలకు నీటి సరఫరా చేయాలని అడిషనల్ కలెక్టర్ అధికారులకు కోరారు. ఉపాధి హామీ పథకంలో ఎక్కువగా భూగర్భ జలాల్లో నీరు నిలువ ఉండేలా పనులకు ప్రధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. తదితర విషయాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అసిఫాబాద్ డి ఎల్ పి ఓ ఉమేర్ హుస్సేన్, మండల ప్రత్యేక అధికారి గుణవంతురావు జాదవ్, జై నూర్ ఎంపీడీవో సుధాకర్ రెడ్డి,ఎంపీ ఓ మోహన్, సూపర్డెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ ఏపీవో నగేష్, ఈజీఎస్, ఆర్డబ్ల్యూఎస్ ఉద్యోగులు, ప్రజలుతదితరులు పాల్గోన్నారు.





## యూనిఫామ్ దుస్తులను త్వరగా కుట్టాలి

**జూన్ 12లోగా విద్యార్థులకు దుస్తుల పంపిణీ**

**సి ఎం ఓ కట్టకం మధుకర్**



**జననినాదం, జైనూర్,మే07:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ దుస్తులను త్వరగా కుట్టాలని సీఎంఓ మధుకర్ కోరారు. ఆయన బుధవారంగౌరవ ఆడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం, జైనూర్ మండలంలోని స్వయం సహాయ సంఘాల (ఎస్ హెచ్ జి )ద్వారా నడుపబడుతున్న యూనిఫామ్ కుట్టు కేంద్రాలను మంగళవారం సిఎంఒ కటకం మధుకర్ పరిశీలించారు. విద్యార్థుల యూనిఫామ్ దుస్తులను త్వరగా కుట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 72 పాఠశాలల విద్యార్థులకు జూన్ 12వ తేదీ నాటికి తప్పనిసరిగా ఒక జత యూనిఫామ్ అందించాలన్నారు.విద్యార్థుల కొలతల ప్రకారంగా ఖచ్చితంగా యూనిఫామ్‌లు సిద్ధం చేయాలని నాణ్యత ప్రమాణాల్లో రాజీ లేకుండా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. పంపిణీ ప్రక్రియలో పారదర్శకత కోసం సంబంధిత వివరాలను మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఇఆర్సీ), పాఠశాల స్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జైనూర్ ఎంఆర్పి ఏం ఐ ఎస్ పవార్ తుకారాం, సిఆర్పిలు గంగు, రవీందర్, జాదవ్ తుకారాం తదితరులు పాల్గోన్నారు.

## పీఎం నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆపరేషన్ సిందూర్ సక్సెస్ పై హర్షం

**బిజెపి జిల్లా కార్యదర్శి సందీప్ రాథోడ్**



**జననినాదం,జైనూర్,మే07:** ఉగ్రవాద చర్యలకు ప్రతికార చర్యగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోఅపరేషన్ సింధూర్ విజయవంతం అయిందని ఆసిఫాబాద్ బీజేపీ జిల్లా కార్యదర్శి సందీప్ రాథోడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన బుధవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ విజయవంతం పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన వారికి ఆపరేషన్ సింధూర్ విజయవంతంతో ఆత్మకుశాంతి చేకురుతుందన్నారు. ఈ ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత దేశం వైపు చూడాలంటే ఇతర దేశాలకు వణుకుపుట్టించేలా చేసిందన్నారు. ప్రజలు కూడా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వానికి అండగా ఉండాలని ఆయన కోరారు.

## ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీ కొని వ్యక్తి మృతి.. ఊట్కూర్‌లో విషాదఛాయలు

ఊట్కూర్ : ద్విచక్ర వాహనంపై వెళ్తూ రోడ్డు పక్కన నిలిపిన వడ్ల ట్రాక్టర్‌ను ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందాడు. మంగళవారం రాత్రి నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం ఓబులాపూర్ క్రాస్ రోడ్డు సమీపంలో జరిగిన ఘటన వివరాలను స్థానికులు, పోలీసులు వెల్లడించారు. మండలంలోని శ్రీరాంనగర్ వీధిలో నివాసం ఉంటున్న కంసాని రాజు(40) నారాయణపేట పట్టణ సమీపంలోని హోటల్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ద్విచక్ర వాహనంపై హోటల్ కు వెళ్లి రాత్రివేళ స్వగ్రామానికి తిరిగి వస్తుండగా గాయత్రి రైస్ ఇండస్ట్రీకి వద్ద లోడుతో వచ్చిన వాహనాలు మెయిన్ రోడ్డుపై బారులు తీరాయి. ద్విచక్రవాహనదారుడు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ట్రాలీని వెనక వైపు నుంచి బలంగా ఢీ కొట్టాడు. దీంతో అతడి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే రాజు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, నలుగురు కూతుళ్లు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై కృష్ణంరాజు తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణపేట జిల్లా దవాఖానకు తరలించామన్నారు. రాజు మృతితో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాన్ని మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొండన్ గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగం, కొక్కు శంకర్ తదితరులు పరామర్శించారు.

## హత్య కేసులో ఇద్దరు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష

**జననినాదం,ఆదిలాబాద్ ప్రతినిధి 07:** ఆదిలాబాద్ జిల్లా లోని జైనథ్ మండలంలో వై ఆర్ కే కన్స్ట్రక్షన్ ఏరియా వద్ద జనవరి 4,2022 జరిగిన హత్య కేసులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు ముద్దాయిలు ఇద్దరికీ యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, ఇద్దరికి చెరో రూ.4 వేల చొప్పున జరిమానా విధిస్తు బుధవారం తీర్పు వెలువరించినట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. జైనథ్ మండలంలో జనవరి 4, 2022 న బంగారి గూడకు చెందిన ఏ1) షేక్ అస్లాం, ఏ2) కోకాటి విజయ్ లు వీరిద్దరూ కలిసి తమ మిత్రుడైన న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆదిలాబాద్ కు చెందిన ఇందూర్ గజానంద్‌ని నమ్మించి తనకున్న హీరో హెచ్ఎఫ్ డీలక్స్‌మోటార్ సైకిల్ ఎలాగైనా దొంగతనం చేయాలనికుట్రతో ఆదిలాబాద్ నుండి పథకం ప్రకారం జైనత్‌వైపు చాందా మీదుగా తీసుకు వెళ్లారని తెలిపారు. డబ్బులు కావాలనే ఉద్దేశంతో ఇందూర్ గజానంద్ ను కత్తితో గొంతు కోసి జైనథ్ శివారులోని వై ఆర్ కే కన్స్ట్రక్షన్ ఏరియా వద్ద పడేసి మఅతుడి మోటార్ సైకిల్ దొంగతనం చేసి పారిపోయారని తెలియజేశారు. అదే రోజు విషయం తెలుసుకున్న ఎస్సై కే జగదీష్ గౌడ్ స్థానిక సర్పంచ్ నుండి దరఖాస్తు తీసుకుని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారని తెలిపారు.అప్పటి ఎస్సై బి పెర్సెస్, సీఐకే మల్లేష్ సహకరించగా కే నరేష్ కుమార్ సిఐ నిందితులను విచారించి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారన్నారు.స్థానిక జిల్లా కోర్టు లో కోర్టు డ్యూటీ అధికారి జమీర్ 25 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా ప్రభుత్వ



న్యాయవాది పిపి మేకల మధుకర్, రహీం లు సాక్షులను విచారించి నేరం రుజువు చేయగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు ఇద్దరు నిందితులకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, జరిమానా వేధించడం జరిగిందని తెలిపారు. కేసులో సాక్షులను విచారించి,నేరం రుజువు చేయడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను అభినందించారు.

## పోక్సో కేసులో నిందితుడికి జైలు శిక్ష

**రూ.60 వేలు జరిమానా**

జననినాదం,రెబ్బన 07:మైనర్ అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి ఆమెను శారీరకంగా వాడుకున్న కేసులో నిందితుడికి ఫోక్సో కేసు కింద 10 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.60 వేలు జరిమానా విధిస్తూ బుధవారం ఆసిఫాబాద్ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంపీ రమేష్ తీర్పు ఇచ్చినట్లు రెబ్బెన సిఐ బుద్దె స్వామి, ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.... రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న 17 ఏళ్ల మైనర్ యువతిని అదే గ్రామనికి చెందిన చూనార్కర్ మహేందర్ (30) వివాహితుడు ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పాడు. నీకు పెళ్లయిందని, ప్రేమ పేరుతో వేధించకని యువతి సూచించిన వినకుండ వెంట పడ్డాడు. అదే క్రమంలో యువతి ఇంటికి అతని రాకపోకలు సాగాయి. అమ్మాయిని మహేందర్ రూ.5 వేలు, ఒక బంగారు ఉంగారం అడిగి, కొద్దీ రోజుల్లోనే ఇస్తానని చెప్పడంతో ఇవ్వగా తిరిగి ఇవ్వలేదు. మహేందర్ తనతో పలుమార్లు శారీరకంగా కలిశాడాని తన తల్లికి తెలిపింది. మైనర్ అయినా తన కూతురికి మాయమాటలు చెప్పి, శారీరకంగా వాడుకున్నందున బాధితురాలి తల్లి రెబ్బెన పోలీస్ స్టేషన్ లో 15.08.2019 న ఫిర్యాదు చేసింది. అప్పటి రెబ్బెన ఎస్.ఐ డి.రమేష్ (మొదటి ఐ.ఓ) కేసు నమోదు చేసి, (ఆసిఫాబాద్ డి.ఎస్.పి, రెండవ ఐ.ఓ ఏ.సత్యనారాయణ) దర్యాప్తు చేసి కోర్టులో నిందితుడిని హాజరు పరిచారు. పి.పి.జగన్మోహన్ రావు, సీ.డీ.ఓ అండ్ లైజనింగ్ ఆఫీసర్ రాంసింగ్, ఏఎస్ఐ సాక్షులను హాజరు పరచగా జడ్జి సాక్షులను విచారించగా, నేరం రుజువు కావడంతో నిందితుడు చూనార్కర్ మహేందర్ కు జైలు శిక్ష జరిమాన విధిస్తూ తీర్పునిచ్చినట్లు వారు తెలిపారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కఅషి చేసిన ప్రస్తుత ఆసిఫాబాద్ ఏ ఎస్ పి చిత్తరంజన్, రెబ్బెన సిఐ బుద్దె స్వామి, రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్, సిబ్బందిని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు అభినందించారు.

# జూన్ 8, 9 తేదీల్లో చేప ప్రసాదం పంపిణీ



హైదరాబాద్ వేదికగా ప్రతి ఏడాది నిర్వహించే ప్రసిద్ధ ఆయుర్వేద పద్ధతిలో చేప ప్రసాదం పంపిణీకి తేదీలు ఖరారయ్యాయి. ఈసారి జూన్ 8, 9 తేదీల్లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమం జరగనుంది. శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారికి ఉపశమనం కలిగించే ఈ సంప్రదాయ చికిత్సలో పాల్గొనేందుకు లక్షలాది మంది రోగులు రావాల్సిన అవకాశముందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.దశాబ్దాలుగా చేప ప్రసాదాన్ని పంపిణీ చేస్తూ వస్తోన్న బత్తినీ కుటుంబం ఈ కార్యక్రమాన్ని సేవా భావంతో నిర్వహిస్తోంది. వారు పేర్కొన్నట్టు ఈసారి సుమారు 5 నుంచి 6 లక్షల మంది రోగులు హాజరవుతారని భావిస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచీ అనేక మంది రోగులు హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.ఈ చేప ప్రసాదం విధానం ప్రత్యేకంగా ఉంటుంది. చిన్న చేపలో ఓ ఆయుర్వేద మందును ఉంచి రోగి మింగేలా చేస్తారు. దీన్ని తీసుకునే ముందు, తరువాత కొన్ని నియమాలు పాటించాల్సి ఉంటుంది. ఉదాహరణకి, మాంసాహారం మానేయడం, కొన్ని రోజులపాటు ప్రత్యేక ఆహారం తీసుకోవడం అవసరం.ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. పెద్ద సంఖ్యలో వచ్చే రోగులకు అనుగుణంగా క్యూలైన్లు, తాగునీరు, ప్రాథమిక వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై అధికారులు చర్యలు తీసుకుంటు న్నారు.ఈ సంప్రదాయ చికిత్సను కొందరు వైద్య నిపుణులు స్వీకరించ కపోయినా, అనేక మంది దీన్ని ఒక ఆశాజ్యోతి లా భావిస్తున్నారు. ఆధునిక వైద్యం పనిచేయని సందర్భాల్లో అలాంటి ప్రత్యామ్నాయ చికిత్సల వైపు మొగ్గుచూపుతున్నారు.ప్రతి ఏడాది జరిగే ఈ కార్యక్రమం బత్తినీ కుటుంబం అందించే నిస్వార్థ సేవకు ప్రతీకగా మారింది. ఈసారి కూడా ప్రభుత్వ సహకారంతో మరింత విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నారు.వంశపారంపర్యంగా కూడా వచ్చే ఛాన్సుఇటీవల ఆస్తమా వ్యాధి చాలా మందిని వేధిస్తోంది. మనం గమనిస్తే పిల్లల నుంచి పెద్దల వరకూ ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ముఖ్యంగా ప్రస్తుత జీవన శైలి, పెరుగుతున్న వాయు కాలుష్యం, పట్టణ జీవితం వంటి అంశాలు ఆస్తమా కేసులు పెరగడానికి ముఖ్య కారణాలు అవుతున్నాయి. ఇది ఊపిరితిత్తుల్లో తలెత్తే ఇబ్బంది. ఆస్తమా ఉన్నప్పుడు శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది, ఛాతి బిగుసుకు పోతుంది, దానితోపాటు దగ్గు, తుమ్ములు, జలుబు వంటి లక్షణాలు కనిపిస్తాయి. చలి కాలంలో అయితే దీనివల్ల బాగా ఇబ్బంది పడతారు. ఈ వ్యాధి వంశపారంపర్యంగా కూడా వచ్చే ఛాన్సుంది. పిల్లలలో చిన్నతనంలోనే మొదలై, సరైన చికిత్స లేకుండా ఉంటే, పెద్దయ్యాకా కూడా అదే సమస్య కొనసాగే ప్రమాదం ఉంటుంది. కొందరిలో వయసు పెరిగేకొద్దీ సర్దిపోతుంది కానీ అందరిలో అలానే జరగనిది.ఆస్తమా రావడానికి కారణాలు చాలా ఉంటాయి. పొగ, దుమ్ము, వాసనలతో నిండిన పరిస్థితులు, చల్లని ఆహారం, ఫ్రిజ్ వాటర్, బాడీ స్ప్రేలు, దోమల కొయ్యిల్స్, ఫ్లవర్స్ పుప్పొడి వాసనలు, పెంపుడు జంతువుల జుట్టు వంటివి దీనికి దోహదం చేస్తాయి. కొన్ని మందులు, తినే పదార్థాలు కూడా అలెర్జీకి కారణమవుతూ ఈ సమస్యను మరింత పెంచుతాయి.ఇది ఒక దీర్ఘకాలిక వ్యాధి. అందుకే క్రమం తప్పకుండా మందులు వాడడం చాలా అవసరం. ఆయాసం లేదంటే మందులు మానేయడం చాలా పొరపాటు. ఎందుకంటే లోపల శ్వాసనాళాల్లో నెమ్మదిగా మార్పులు వచ్చి శాశ్వతంగా మిగిలిపోతాయి. ఆ మార్పులు తర్వాత శ్వాస సమస్యలను మరింత బిగింతగా మార్చేస్తాయి. అందుకే వైద్యుడు చెప్పిన విధంగా మందులు వాడుతూ ఉండాలి.ఆస్తమా ఉన్న పిల్లలు కూడా మిగిలిన పిల్లల మాదిరిగానే సాధారణ జీవితాన్ని గడపవచ్చు. పెరుగుదలలోనూ తేడా ఉండదు. ఈ వ్యాధిని జాగ్రత్తగా నియంత్రిస్తే, వారిలో ఆత్మవిశ్వాసం తగ్గకుండా, ఆరోగ్యంగా ఉండగలగుతారు.ఇంకా చాలా మందికి ఓ అపోహ ఉంది. చేప మందు వాడితే ఆస్తమా పోతుందన్న భావన. కానీ దీన్ని మరియు వైద్యులు ఖండిస్తున్నారు. శాస్త్రీయంగా చూస్తే, చేప మందుతో ఆస్తమా తగ్గుతుందన్న ఎటువంటి ఆధారాలు లేవు. కొంతమందిలో దానికి ప్రతికూల ప్రభావాలే ఎక్కువగా ఉంటాయి. కాబట్టి అటువంటి మార్గాల వైపు వెళ్లడం అంత మంచిది కాదు.ఆస్తమా ఉన్నవాళ్లు వ్యాయామం మానేయడం కాదు, మరింత చేస్తే మంచిదే. శరీరంలో రక్త ప్రసరణ బాగుంటే, ఊపిరితిత్తులకు ఎక్కువ ఆక్సిజన్ అందుతుంది. ఇలా ఉండటం వల్ల ఆస్తమా ఎటాక్స్ తగ్గుతాయి. అదే విధంగా యోగా, ప్రాణాయామం వంటి శ్వాస వ్యాయామాలు శరీరానికి ఎంతో ఉపయోగపడతాయి. వీటివల్ల శ్వాసను నియంత్రించే శక్తి పెరుగుతుంది. ఒత్తిడి తగ్గుతుంది.ఇంకో ముఖ్యమైన విషయం, ఆస్తమాకు స్పెసిఫిక్‌గా ఎటువంటి వ్యాక్సిన్ లేదు. కానీ ఫ్లూ వచ్చినప్పుడు ఆస్తమా ఎక్కువగా అవుతుంది కాబట్టి ఫ్లూ వ్యాక్సిన్ వేయించడం వల్ల కొంత ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా పిల్లల విషయంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.ఇవి అన్ని చూస్తే, ఆస్తమా అనేది పూర్తిగా పోతుంది అనే చెప్పడం కష్టం. కానీ దాన్ని పూర్తిగా నియంత్రించడం మాత్రం సాధ్యమే. ఇందుకోసం ముందుగానే లక్షణాలు గుర్తించి, వైద్యుల సలహా మేరకు మందులు వాడుతూ, జీవనశైలిలో మార్పులు తీసుకురావడం చాలా అవసరం.

## అల్లూరి ఆశయ సాధనను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోపి మూర్తి**



భీమవరం : స్వతంత్ర సంగ్రామంలో తన ప్రాణాలు సైతం పణంగా పెట్టిన అల్లూరి సీతారామరాజు ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి పిలుపునిచ్చారు. భీమవరంలోని అల్లూరి కాశ్య విగ్రహానికి ఎమ్మెల్సీ గోపి మూర్తి యుటిఎఫ్ నేతలు పుష్పాంజలి ఘటించి బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోపి మూర్తి మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో తన ప్రాణాలను అర్పించిన ధీరుడు అల్లూరి సీతారామరాజుని కొనియాడారు. అల్లూరి జీవితంన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గిరిజనులను ఒకే తాటి పైకి తీసుకొచ్చి స్వతంత్ర ఉద్యమానికి నాంది పలికారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.ఎస్ విజయరామరాజు, పట్టాభి రామయ్య, సీతారామరాజు, సిహెచ్ వి ప్రసాద్, రామకృష్ణ రాజు, ఏసుబాబు పాల్గొన్నారు.

## పలు ఉత్తరాది ప్రాంతాల విమానాలను రద్దు చేసిన ఎయిర్ ఇండియా

రంగారెడ్డి: ఇండియా పాకిస్తాన్ యుద్ధం నేపథ్యంలో ప్రముఖ ఎయిర్ ఇండియా కంపెనీ ఈరోజు నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోద్పూర్, అమృత్సర్, భుజ్, జాంనగర్, చండీగఢ్, రాజ్కోట్ ప్రాంతాలకు తమ విమాన సర్వీసు నిలిపివేస్తున్నట్లు ఎయిర్ ఇండియా ట్విట్టర్ లో పోస్ట్ చేసింది. అమృత్సర్ నుండి విదేశాలకు వెళ్లే రెండు అంతర్జాతీయ విమానాలను కూడా ఢిల్లీ కి ఎయిర్ ఇండియా అధికారులు మార్చారు. ప్రస్తుతం యుద్ధమేఘాల పరిస్థితుల్లో ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నట్టు ప్రయాణికులకు జరుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది.

# రెండు ప్రత్యేకతలతో మహానాడు


కడప, మే 7,: తెలుగుదేశం పార్టీ పెద్ద పండుగ మహానాడుకు రంగం సిద్ధం అయ్యింది. టిడిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి పెద్ద పండుగగా నిలుస్తోంది మహానాడు. నందమూరి తారక రామారావు పుట్టిన రోజు నాడు? మూడు రోజులపాటు మహానాడు జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తోంది. కోవిడ్ సమయంలో మాత్రం ఆన్లైన్ విధానంలో సైతం ఈ వేడుకను జరుపుకున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా.. లేకపోయినా మహానాడుకు అత్యంత ప్రాధాన్యమిస్తూ వచ్చారు. ఈ ఏడాది కడపలో మహానాడు నిర్వహణకు నిర్ణయించారు. అందుకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు ఊపుతో ఉన్న టిడిపి మహానాడు పండుగకు రెట్టింపు ఉత్సాహంతో సిద్ధమైంది.అయితే ఈసారి నిర్వహించే మహానాడుకు రెండు ప్రత్యేకతలు ఉన్నాయని టిడిపి నేతలు చెబుతున్నారు. పార్టీ అధినేత చంద్రబాబుకు 75 వసంతాలు పూర్తయిన నేపథ్యంలో జరుగుతున్న మహానాడు కావడం పార్టీ శ్రేణులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. మరోవైపు కూటమి సర్కార్కు బలమైన మద్దతు దక్కడం.. మరోసారి టిడిపి కూటమికి అవకాశం ఉంటుందన్న వార్తల నేపథ్యంలో.. మహానాడుకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. అందుకే చిరకాల ప్రత్యర్థి అయిన జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లాలో మహానాడు ను ఘనంగా జరుపుకోవాలని టిడిపి శ్రేణులు భావిస్తున్నాయి. టిడిపి చరిత్రలోనే కడపలో మహానాడు నిర్వహించడం ఇదే తొలిసారి. కడపలో సైతం టిడిపి కూటమి.. ఏడు స్థానాల్లో విజయం సాధించి తొలిసారిగా అక్కడ ఆధిపత్యం ప్రదర్శించింది.సాధారణంగా కడప అంటేనే వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి పెట్టని కోట. దశాబ్దాలుగా అక్కడ ఆ కుటుంబ హవా నడుస్తూ వస్తోంది. టిడిపి ఆవిర్భావ సమయంలో సైతం




అక్కడ ఆ కుటుంబం సత్తా చాటింది. ఉమ్మడి ఏపీలో అన్ని జిల్లాలను టిడిపి శాసించింది. కానీ కడప విషయానికి వచ్చేసరికి మాత్రం అటువంటి పరిస్థితి ఉండేది కాదు. దానికి కారణం వైయస్ రాజశేఖర్ రెడ్డి. అందుకే ఇప్పుడు ఆ జిల్లా విషయంలో వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోకూడదని టిడిపి భావిస్తోంది. పట్టు బిగించేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగానే ఆ జిల్లాలో మహానాడు నిర్వహిస్తోంది.ఈ నెల చివర్లో మూడు రోజులపాటు మహానాడు కడపలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లలో టిడిపి నేతలు నిమగ్నమయ్యారు. గతంలో జిల్లా నేతలకు ఆ బాధ్యతలు అప్పగించేవారు. కానీ ఈసారి అటువంటి పరిస్థితి లేకుండా రాష్ట్రస్థాయి నాయకులు పర్యవేక్షిస్తున్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఇతర ముఖ్య నేతలు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. అందరికీ ఆమోదయోగ్యమైన ప్రాంతాన్ని మహానాడు వేదికగా ఎంపిక చేశారు. రాయలసీమ నేతలంతా మహానాడు పై దృష్టిపెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు కడప రానున్నారు. అయితే రాయలసీమలో భారీగా జన సమీకరణ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పార్టీ అధికారంలో ఉండడంతో సునాయాసంగా ఏర్పాట్లు చేయగలుగుతున్నారు.

# ఇక రియల్ పరుగులేనా

విజయవాడ, మే 7: ఆంధ్రుల రాజధాని అమరావతి పునః ప్రారంభ పనులు షురూ అయ్యాయి. గత ఐదేళ్లుగా నిలిచిపోయిన పనులను తిరిగి పట్టాలెక్కించే పనిలో ఏపీ ప్రభుత్వం పడింది. ఇందులో భాగంగా అమరావతి పునః ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఇందుకు దేశ ప్రధాని నరేంద్ర మోదీని ముఖ్య అతిథిగా ఆహ్వానించింది. భారీ సభా వేదికపై నుంచి కీలకమైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునరుద్ధరణ సహా రాష్ట్ర పరిధిలో రూ.58,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ మే 2వ తేదీన శంకుస్థాపన చేశారు. అంతేకాదు రాజధాని నిర్మాణానికి పూర్తి మద్దతు ఉంటుందని హామీనిచ్చారు. అమరావతి అంటే కేవలం ఒక నగరం మాత్రమే కాదని? ఒక శక్తి అంటూ వ్యాఖ్యానించారు.రాజధాని పనుల పునరుద్ధరణ పనుల నేపథ్యంలో రియల్ ఎస్టేట్ వర్గాల్లో మళ్లీ ఆశలు చిగురుస్తున్నాయి. గత ఐదేళ్లలో పూర్తిగా డీలాపడిపోయిన పరిస్థితి ఉండగా? ప్రస్తుతం పునర్ధరణ పనులు జరుగుతుండటంతో పెట్టుబడి పెట్టేందుకుచాలా మంది ఆసక్తి చూపేఅవకాశం ఉందనిరియల్ ఎస్టేట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రభుత్వం చర్యలు? డెవలపర్లు, ఇన్వెస్టర్లలో ఆత్మవిశ్వాసాన్ని పెంచే దిశగా ఉన్నాయని అభిప్రాయపడు తున్నారు. అమరావతి నిర్మాణం పునఃప్రారంభంలో భాగంగా అసెంబ్లీ, సచివాల యం, హైకోర్టుభవనాలు,జ్యుడీషియల్ రెసిడెన్షియల్ క్వార్టర్ల నిర్మాణం తో పాటు 5,200 కుటుంబాలకు ఇళ్ల భవనాలు సహా రూ.49,000 కోట్ల విలువైన 74 ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అమరావతి నగరం కల సాకారమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి పనులు? ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని వేగవంతం చేస్తాయని చెప్పారుకీలకమైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయడంతో ముఖ్యంగా అమరావతి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగం పునరుద్ధరణకు మంచి అవకాశాలు ఉన్నాయని క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు బయన శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం చేశారు.ఆరు నెలలుగా డెవలపర్లు, ఇన్వెస్టర్లలో సెంటిమెంట్లో సానుకూల మార్పును గమనించామని ఆయన చెప్పారు. ముఖ్యంగా అమరావతి పనులు పట్టాలెక్కడంతో పాటు ప్రభుత్వం తరపున క్రియాశీలక భాగస్వామ్యం ఉండటంతో



రియల్ ఎస్టేట్ మార్కెట్ లో స్పష్టత, విశ్వాసం పుంజుకున్నాయని చెప్పారుఅమరావతిలో పెట్టుబడి పెట్టాలంటే అంతకుముందు ఇన్వెస్టర్లలో అనిశ్చితి నెలకొని ఉండేది. ఇన్వెస్టర్లకు తమ పెట్టుబడులు పెరుగుతాయన్న భరోసా ఉండాలి. గతంలో లేకుండేది. ఇప్పుడిప్పుడే స్పష్టత వస్తోంది. పెట్టుబడిదారుల కార్యకలాపాలు పెరగడంతో వచ్చే ఆరు నెలల్లో భూముల ధరలు 15-20 శాతం పెరుగుతాయని ఆశించవచ్చు" అని శ్రీనివాసరావు తెలిపారు.హైదరాబాద్ కు చెందిన కు చెందిన హను రెడ్డి రియల్టర్ జీవీ జగదీష్ ప్రకారం?. "ఈ ప్రాంతంలో సగటు భూమి రేట్లు చదరపు గజానికి రూ .25,000 రూ .30,000 మధ్య ఉన్నాయి. నిర్మాణ ప్రాపర్టీ ధరలు చదరపు అడుగుకు రూ .4,000 వరకు ఉన్నాయి. స్థలాన్ని బట్టి భూముల ధరలు మారుతుంటాయి. శివార్లలోని వ్యవసాయ ప్లాట్ల ధర ఎకరానికి రూ.2-3 కోట్లుగా ఉంది. కీలకమైన గ్రోత్ కారిడార్ అయిన అమరావతి- గుంటూరు బెల్ట్ లో ప్రధాన భూమి ధర ఎకరాకు రూ.5-10 కోట్ల వరకు ఉంది" అని వివరించారు."ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ పెట్టుబడుల భవిష్యత్తు ప్రభుత్వ నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుంది. అమరావతి కోసం ప్రభుత్వ సిద్ధం చేసిన రోడ్ మ్యాప్ ను స్థిరంగా అమలు చేస్తే పెట్టుబడి దారుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది" అని అభిప్రాయ పడ్డారు.2014 లో రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని నిర్ణయించబడింది. యూకేకు చెందిన ప్రఖ్యాత సంస్థ ఫోస్టర్ అండ్ పార్టనర్స్ మాస్టర్ ప్లాన్ రూపొందించింది. విజయవాడ-గుంటూరు మధ్య 217.23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో సమగ్ర అభివృద్ధిని ప్రతిపాదించింది.

# బిజెపిది ప్రజావ్యతిరేక విధానం

**వక్ఫ్ చట్టంలో ముస్లిమేతరులకు స్థానం సరికాదు**
**ప్రజల మౌళిక వసతులు పట్టించుకోని ప్రభుత్వం**
**సిపిఎం సీనియర్ నాయకులు గఫూర్**

కర్నూలు,ఏప్రిల్7 : దేశంలో రోజురోజుకు ఫాసిజం పెరుగుతోందని సిపిఎం సీనియర్ నాయకులు గఫూర్ ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని చెప్పారు. వక్ఫ్ సవరణ చట్టం ఏకపక్షమని అభిప్రాయపడ్డారు. ఇందులో ముస్లిమేతరులను సభ్యులగా చేయాలన్న నిర్ణయం సరికాదని అన్నారు. మార్క్సిజాన్ని ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.కేంద్రంలోని బిజెపి మతోన్మాద శక్తుల మనువాద పాలన, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్లకు జాతి సంపదను అప్పచెప్పే విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఇకపోతే ఉపాధి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా వారికి కనీస వసతులు కల్పించాలని అన్నారు. ఏప్రిల్ మొదటి వారంలోనే ఎండలు ప్రతాపం చూపుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరాయి. ఈ ఎండలతో ఉపాధి కార్మికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వేసవి నేపథ్యంలో గతంలో ప్రతిరోజూ ఒక్కో కార్మికుడికి రెండు లీటర్ల తాగునీటి కోసం రూ.5 వేతనంతో పాటు ఇచ్చేవారు. ఇప్పుడా పరిస్థితి లేదని కార్మికులు తెలిపారు. తట్టకు రూ.3, గునపానికి రూ.5 ఇవ్వడం కూడా నిలిపివేశారని చెబుతున్నారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని అధికారులు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం పూర్తిగా అందట్లేదు. పని ప్రదేశంలో కనీస వసతులను కల్పించడం ప్రభుత్వం మరిచిందని పలువురు ఉపాధి కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు చేస్తున్న కార్మికులను వసతుల గురించి ఆరా తీయగా నీడ కోసం కనీసం టెంట్లు కూడా లేవు. మండుటెండలో పనులు చేయాల్సి వస్తోందని ఉపాధి కార్మికులు వాపోయారు. ప్రథమ చికిత్స కిట్లు ఉన్నప్పటికీ మందులు ఉండడం లేదని వివరించారు. రెక్కాడితేనేగాని డొక్కాడని పరిస్థితి వీరిది. ఎండలున్నప్పటికీ పొట్టకూటి కోసం ఉపాధి పనులకు వెళ్లాల్సి వస్తోంది. టెంట్లుగానీ, తాగునీటి సౌకర్యంగానీ కల్పించడం లేదు. ఇంటి నుంచే తాగునీటిని పట్టుకెళ్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే మందులు కూడా ఇవ్వడం లేదు. పని ప్రదేశాల్లో వారికి రోణ కల్పించాలని గఫూర్ కోరారు.

# మేడ్చల్ రైల్వే స్టేషన్ ముందు సిఐటియూ ధర్నా

మేడ్చల్: రైల్వే రంగాన్ని ప్రైవేటుపరం చేయొద్దని సిఐటియు ఆధ్వర్యంలో మేడ్చల్ రైల్వే స్టేషన్ ముందు సిఐటియు నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ ఎం.నరేష్ మాట్లాడుతూ తక్కువ ఖర్చు గల రవాణా మార్గం, రైలు ప్రయాణం సాహిన్య ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, ముఖ్యంగా వలస కార్మికుల జీవితాలతో విడదీయలేనిదన్నారు. రోజుకు కోటీ యాభై లక్షల మందికి రవాణ సౌకర్యంగా ఉన్న రైల్వే రంగాన్ని పటిష్టంగా అమలు జరపకుండా ప్రభుత్వం బాధ్యత నుండి తప్పించు కుంటోందని ఆరోపించారు. కోవిడ్ తరువాత సాధారణ పాసెంజర్ రైళ్ల ను బాగా తగ్గించారని సుమారు 160 సర్వీసులు నిలిపివేశారని ఎక్స్ ప్రెస్ రైళ్లలో సాధారణ కంపార్ట్మెంట్ల సంఖ్య తగ్గిపోయిందని. వాటిస్థానంలో వందేభారత్ రైళ్లు మరియు డైనమిక్ ఛార్జీలు వంటి ఖరీదైన రైళ్లు ప్రవేశపెట్టారు విమర్శించారు. సీనియర్ సిటిజన్లు, పిల్లలు, వికలాంగులు మొదలైన వారికి ఇచ్చే రాయితీలు తొలగించబ డ్డా యని రైల్వే స్టేషన్లు, రైళ్లు, ట్రాక్లు మొదలైనవి. గూడ్స్ షెడ్లు మొదలైన వాటి నిర్వహణ, పరిపాలన ప్రైవేటు కాంట్రాక్టర్కు కట్టబెడు తున్నారని ఆరోపించారు. 90 శాతం రైళ్లు, రైల్వేస్టేషన్లలో కనీస వసతులు లేవని. చర్లపల్లి వంటి రైల్వేస్టేషన్ లను అధునీకరించి సర్వీస్ చార్జీల పేరుతో దిగువ మధ్యతరగతి, సామాన్య ప్రజలపై, భారాలు మోపుతున్నారని. పార్కింగ్ ఫీజులు కూడా అందుబాటులో లేని పరిస్థితి నెలకొందని అన్నారు.రైల్వే ప్రైవేటికరణ వల్ల సరుకు రవాణా ఛార్జీలు పెరగటంతో వస్తువుల ధరలు పెరుగుతాయని. భద్రత పట్ల నిర్లక్ష్యం, కార్పొరేట్లకు లాభాలు పెంచటం కోసం రైల్వేల ను కేంద్ర ప్రభుత్వం బరితెగించి ప్రైవేటీకరిస్తున్నదని ఆరోపించారు, రైల్వేల ప్రైవేటీకరణను ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కే.నర్సింగ్ రావు, ప్రశాంత్, రమేష్, కొమురయ్య, చెంద్రశేఖర్, ప్రేమలత, విజయలక్ష్మి, పూజ, వసంత, జ్యోతి, లత, మహేశ్వరి, చంద్ర, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# టేకులపల్లి మండలంలో 90 ఎకరాలకు ఎల్టీఆర్ కేసు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిమే 07: టేకులపల్లి మండలంలోని కొప్పురాయి రెవెన్యూ గ్రామం ఒక మారుమూల ఏజెన్సీ ప్రాంతం. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని అనేక ఏజెన్సీ గ్రామాలలాగే కొప్పురాయి ప్రాంతం కూడా నేతల దయా దాక్షిణ్యాల కోసం ఎదురు చూస్తున్నది. ఎన్నికలప్పుడు తప్ప అధికారులు, నాయకులు దృష్టి పెట్టని ఆదివాసి ప్రాంతాల్లో ఒకటి. ఈ ప్రాంతంలోకి ఎనబయ్యో దశకంలో ఆంధ్రకు చెందిన గుంటూరు ప్రాంతం నుండి అగ్ర వర్ణానికి చెందిన వారు వలస వచ్చారు. అమాయక ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వందల ఎకరాల రెవెన్యూ భూములను వారి కబంధ హస్తాల్లోకి తీసుకున్నారు. అడిగేవారు లేకపోవడంతో మరో అగ్ర వర్ణానికి చెందిన కుటుంబాలను కూడా కొప్పురాయి ఏజెన్సీ ప్రాంతానికి ఆహ్వానించి ఇప్పటి వరకూ సుమారు నాలుగు వందల ఎకరాల వ్యవసాయ భూములను గిరిజన చట్టాలను ఉల్లంఘించి తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. తరతరాలుగా ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగిన ఆదివాసీలకు పట్టుమని ఐదెకరాలకు కూడా పట్టాలు లేకుండా జీవిస్తుండగా ఎనభయ్యో దశకంలో వలస వచ్చిన రెండు అగ్ర వర్ణ కుటుంబాలకు వారితో పాటు వచ్చిన వారి బంధువర్గాలకు ఒక్కొక్కళ్ళకు ఇరవై ఎకరాలకు పట్టాలు కలిగి ఉ ండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. రెవెన్యూ అధికారుల సహాయంతో ఆదివాసీ చట్టాలకు తూట్లు పొడిచి పట్టాలు పొందడమే కాకుండా అక్కడే పుట్టిపెరిగిన గిరిజనులు అడవికి వెళ్లే దారులను సైతం మూసి ఆదివాసీలపై దౌర్జనానికి దిగుతున్నారు. మామిడి, జామాయిల్ సాగు చేస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్నారు. వారి స్వాధీనంలో ఉన్న భూములలో నుండి ఆదివాసీలు నడవడానికి కూడా అనుమతించని అరాచక భూస్వామ్య వ్యవస్థ కొప్పురాయి రెవెన్యూ ప్రాంతంలో వెళ్ళూనుకుంది. గిరిజనులకు చెందవలసిన వందల ఎకరాలను ఆక్రమించుకుంటూ వారిపైనే దౌర్జన్యాలకు దిగుతున్న అగ్ర వర్ణ గిరిజనేతరులపై ఆదివాసులు కన్నెర్ర చేశారు. కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయంలో ఎల్టీఆర్ కేసు నమోదు

### గిరిజనేతరులతో రాజీ కోసం రంగంలోకి దిగిన గిరిజన ప్రజా ప్రతినిధులు?
### ఎల్టీఆర్ కేసు రాజీ పడాలి లేదంటే మీ అంతు చూస్తాం అంటు బెదిరింపులు

చేయాలని పదకొండు కుటుంబాలపై ఫిర్యాదు చేయడంతో అందరికీ నోటీసులు వచ్చాయి. దీంతో బెంబేలెత్తిన గిరిజనేతరులు రాజీ ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ అన్యాయపు రాజీ ప్రయత్నంలో గిరిజన ప్రజా ప్రతినిధులు, ఆదివాసి కుల పెద్దలే ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.

రాజీ పడాలని ఒత్తిడి చేస్తున్నారు: ఎల్టీఆర్ ఫిర్యాదు దారులు: ఈ కేసును వాపస్ తీసుకోకపోతే గ్రామంలో కొంతమంది అధికార పార్టీకి చెందిన మా గిరిజనులను మా పైకి ఉసుకూలిపి మమ్మలను గ్రామ బహిష్కరణ చేస్తామని అంటున్నారని కన్నీరు మున్నీరు అయ్యారు. భారత రాజ్యాంగంలో గిరిజనలకు కల్పించిన హక్కులు, చట్టాలను రక్షించాల్సినహౌఅధికార పార్టీ నాయకులే ఈ గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ ఎల్టీఆర్ కేసు పెట్టిన గిరిజనులను భయపెడుతూ వందలాది ఎకరాలు ఆక్రమించుకున్న గిరిజనేతరులకు గిరిజననాయకులే వత్తాసు పలకటం తగదన్నారు. ఇది జాతి ద్రోహం అని, తల్లీ పాలు తాగి రొమ్ము గుద్దడం అంటే ఇదే అన్నారు. గిరిజన చట్టాలపై పోరాటం చేస్తున్న మాకు వీరి వల్ల హౌప్రాణహాని ఉందని తెలిసి కూడా పోరాడుతున్నామని ఇది కేవలం భూపోరాటమే కాదని గిరిజనుల ఆత్మగౌరవానికి సంబంధించిన పోరాటమని ఇందులో తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టడానికిహౌహౌసిద్ధంగా ఉన్నామని అన్నారు. గిరిజన సంఘాలు, మేధావులు మీడియా గిరిజనులకు అండగా ఉండాలని కోరారు.

## పిఠాపురంలో దారుణం

### చిన్నారిని బావిలో పడేసిన గుర్తు తెలియని వ్యక్తులు
### ఇంటి ముందు పసుపు, కుంకుమ, నిమ్మకాయ



పిఠాపురం : డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సొంత నియోజకవర్గం పిఠాపురంలో దారుణమైన ఘటన జరిగింది. కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలోని స్థానిక జగ్గయ్య చెరువు కాలనీలో గుర్తుతెలియని వ్యక్తులు ముక్కుపచ్చలారని నెలల చిన్నారిని బావిలో పడేసిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నరసింగపురం గ్రామానికి చెందిన పి సతీష్ కు పట్టంలోని యనాదుల కాలనికీ చెందిన పి.శైలజలు 2023లో ప్రేమ వివాహం చేసుకున్నారు. శైలజ ఐదు నెలల క్రిత పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చారు. శైలజ తన పాపతో జగ్గయ్య చెరువులో అమ్మ వాళ్ళ ఇంట్లో ఉంటోంది. ఈ నేపథ్యంలో బుధవారం ఒంటి గంట ప్రాంతంలో పాప కనపడం లేదని తాత పి దుర్గరావు పట్టణ పోలీసులకు సమాచారం అందజేశారు. తిరిగి పోలీసులతో ఇంటికి వచ్చి చూసేసరికి వాళ్ళు నివాసం వుంటున్నా ఇంటి ముందు జనాలు గుమ్మిగూడి ఉన్నారు. ఇంటి వెనకాల బావిలో పాప మృతదేహం ఉంది. ఇంటి ముందు క్షుద్ర పూజలు చేసినట్టుగా పసుపు, కుంకుమ, నిమ్మకాయలు ఉన్నాయి. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నార్త్ లో పలు విమానశ్రయాలు మూసివేత



న్యూఢిల్లీ, మే 7, : పాకిస్తాన్, పీఓకేలోని ఉగ్రవాద శిబిరాలపై భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సిందూర్ కు శ్రీకారం చుట్టాయి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 9 ఉగ్రవాద స్థావరాలను విజయవం తంగా ధ్వంసం చేసింది. ఈ క్రమంలో పాకిస్తాన్, భారత్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలతో బుధవారం ఉ త్తర భారతదేశంలోని పలు ప్రాంతాలలోని విమానాశ్రయాలు మూసివేయనున్నారు. ఈ మేరకు విమాన ప్రయాణికులకు ఎయిర్ లైన్స్ సంస్థలు సూచనలు చేస్తున్నా యి.ధర్మశాలతో పాటు లేహ్, జమ్మూ, శ్రీనగర్, అమృత్‌సర్‌తో సహా పలు విమానాశ్రయాలు తదుపరి నోటీసు వచ్చే వరకు మూసివేసి ఉంటాయని స్పైస్ జెట్ ఎయిర్‌లైన్స్ ఒక పోస్ట్‌లో తెలిపింది. ఈ సమయంలో రాకపోకలు చేసేవారు ఈ విషయాన్ని గమనించాలని సూచించింది. పలు విమానయాన సంస్థలు ఇదివరకే టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణీకులు ప్రస్తుత పరిణామాలు గమనించి ప్రయాణాన్ని తదనుగుణంగా ప్లాన్ చేసుకోవాలని చెబుతున్నాయి.భారత బలగాల చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తరువాత కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా ధర్మశాల , లేహ్, జమ్మూ , శ్రీనగర్, అమృత్‌సర్ సహా ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలోని విమానాశ్రయాలు తాత్కాలికంగా మూసివేశారు. తదుపరి నోటీసు వచ్చే వరకు అవి సేవలు అందించవని అధికారులు స్పష్టం చేశారు. వీటి కారణంగా ప్రస్తుత రాకపోకలకు టికెట్లు బుక్ చేసుకున్న వారి జర్నీ ప్రభావితం కావచ్చు. ప్రయాణీకులు తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకోవడమే, లేక ప్రత్యామ్నాయం ప్లాన్ చేసుకోవాలని ఎయిర్ లైన్స్ సంస్థల ప్రతినిధులు సూచించారు. దేశంలోని ఎంపిక చేసిన నగరాలకు, అక్కడి నుండి బయలుదేరే ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రయాణికులకు విమాన ప్రయాణానికి సంబంధించి అడ్వైజరీ జారీ చేసింది. శ్రీనగర్, జమ్మూ, అమృత్సర్, లేహ్, చండీగఢ్, ధర్మశాలకు వెళ్లేవారు, అక్కడి నుండి బయలుదేరే విమాన సేవలు అందుబాటులో లేవని ఎక్స్ ఖాతాలో తెలిపింది. విమానాశ్రయానికి చేరుకునే ప్రస్తుత స్థితిని తనిఖీ చేసుకోవాలని విమానయాన సంస్థలు తమ ప్రయాణికులను కోరాయి. "మారుతున్న పరిస్థితుల కారణంగా శ్రీనగర్, జమ్మూ, అమృత్సర్, లేహ్, చండీగఢ్, ధర్మశాలకు వెళ్లేవారు.. అక్కడి నుంచి బయలుదేరే మా విమానాలు ప్రభావితం అయ్యాయి. ఈ ఎయిర్ పోర్టులు మూసివేడంతో ప్రస్తుతం విమాన ప్రయాణాలు సాధ్యం కాదని, దయచేసి ఈ విషయాన్ని గమనించాలని మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము" అని ఇండిగో పోస్ట్ చేసింది. గగనతల పరిమితుల వల్ల బికనీర్‌కు వెళ్లే, అక్కడి నుండి బయలుదేరే విమానాలు సైతం అందు బాటులో లేవు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి అర్థం చేసుకోవాలని సూచించారు.పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై "ఆపరేషన్ సిందూర్"లో భాగం గా ఈ దాడులు చేసింది భారత సైన్యం. విజయవంతగా భారత బలగాలు తమ టార్గెట్ పూర్తి చేశాయని, ఎలాంటి సైనిక స్థావరాల జోలికి వెళ్లలేదని భారత రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 25 మంది భారతీయులు, ఒక నేపాలీ పౌరుడు ప్రాణాలు కోల్పోయారు. అందుకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ కు శ్రీకారం చుట్టి తమ సత్తా చాటింది.

## ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ డ్రాయింగ్ , పెయింటింగ్ ఉచిత శిక్షణ తరగతులు




గోదావరి ఖని : వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, 4 సంవత్సరాల నుండి ,15 సంవత్సరాల లోపు పిల్లలకు.ఆర్ట్స్, క్రాఫ్ట్స్ , డ్రాయింగ్ పెయింటింగ్ వేసవి ఉచిత శిక్షణ తరగతులను గోదావరి ఖని లో నిర్వహిస్తున్నట్లు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్, సురభి శ్రీధర్ తెలిపారు. ఈ శిక్షణ పై ఆసక్తి ఉన్న పిల్లలు ఈనెల12 తేదీలోపు, ఆధార్‌కార్డుజిరాక్స్, రెండు పాస్ ఫొటోస్‌లతో దరఖాస్తు చేసుకోవాలనితెలిపారు. మరిన్ని వివరాల కు 8977748838 నెంబర్ ను సంప్రదించగలరని తెలిపారు.

## దాడితల్లి సిరిమానోత్సవంలో అపశృతి

### రథం ఎక్కడంతో విరిగిన యువకుడి కాలు



బొబ్బిలి : విజయనగరం జిల్లా బొబ్బిలిలో జరిగే గొల్లపల్లి దాడితల్లి సిరిమానోత్సవంలో అపశృతి చోటుచేసుకుంది. స్థానిక జెండామాల్ జంక్షల్లో మంగళవారం రాత్రి 11.15 గంటల సమయంలో మీగడవీధికి చెందిన అంటిపేట జయరాం పైనుంచి రథం చక్రం వెళ్లడంతో తీవ్రంగా కాలు విరిగిపోయింది. తీవ్రంగా గాయపడిన జయరాంను పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా ప్రధమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం విజయనగరం తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కటాక్షంతో ప్రజల సుభిక్షంగా ఉండాలి
### ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు వేడుకలు
### వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలకు పోటెత్తిన జనం
### కోదాడ రామాలయంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ప్రత్యేక పూజలు



సూర్యాపేట జిల్లా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, పట్టణ సిఐ రజిత రెడ్డి లుఅన్నారు. బుధ వారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా కోదండరామ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. అమ్మవారి కటాక్షంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య మమతాను నురాగాలు, పరోపకారం భావాలు పెరుగు తాయి అన్నారు మంచి కోసం జరిగే కార్యక్రమాల్లో అందరూ భాగస్వా ములు కావాలన్నారు. అనంతరం నాగు బండి వీరయ్య భద్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ కోదాడ ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఎర్ర వెంకటనా రాయణ జ్ఞాపకార్థం ధర్మపత్ని ఎర్ర భారతమ్మ వారి కుమారులు ఎర్ర శ్రీనివాసరావు ఎర్ర చంద్రశేఖర్, కుటుంబ సభ్యులు జ్యోతి, వశిష్ట,గాయత్రి ,అనూష, విదిజ్ఞచారు హాసినిల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్నిసిఐ రజిత రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గరిని శ్రీధర్ రాయపూడి వెంకటనారాయణ పైడిమర్రి నారాయణరావు జిల్లా జనార్ధన్ బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## మే 20 న దేశవ్యాప్త జరిగే సమ్మెను జయప్రదం చేయండి

### కార్మిక వర్గానికి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు



రామగుండం:మే 20 న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతంకై ప్రచారంలో భాగంగా ఈరోజు సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 11ఏ గని వద్ద గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు హెచ్ ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కుల నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ మీటింగ్ లో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ , హెచ్ ఎం ఎస్ రాష్ట్ర నాయకులు తిప్పారపు సారయ్య, టీ ఎస్ యు ఎస్ రాష్ట్ర కార్యదర్శి సమ్మ రాజయ్య , ఏ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు జి రాములు , టి ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు ఏడుకొండలు మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు కట్టు బానిసలను చేసే నాలుగు లేబర్ కోడలు మాకొద్దంటూ కార్మిక చట్టాల జోలికి వస్తే ఐక్య పోరాటాలతో కార్పొరేట్ విధానాలను పాతాళానికి తొక్కి పెడతామని కార్మిక వర్గం ఐక్యతతో చేసే ఐక్య పోరాటాలలో కార్మికులంతా భాగస్వాములు కావాలన్నారు. పాలకుల విధానాలను మార్చుకోకుంటే పాలకులనే మార్చే శక్తి కార్మిక వర్గానికి ఉందని గత పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చే ప్రభుత్వ విధానాన్ని గత పోరాటాల వారసత్వం స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా పోరాడాలని కార్మిక హక్కులను రక్షించుకోవడం కోసం మే 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ గేట్ మీటింగ్ లో కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, జి ఎల్ బి కే ఎస్ (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి అశోక్, ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాతంగి రాయమల్లు, జీడికే 11ఏ ఫిట్ సెక్రటరీ హెచ్ ఎం ఎస్ నాయకులు కిరణ్ కుమార్, జి ఎల్ బి కే ఎస్ (ఐ ఎఫ్ టీ యు) ఆర్ జి వన్ డివిజన్ కార్యదర్శి చింతల శేఖర్,నాయకులు కుమారస్వామి, టీ ఎన్ టి యు సి నాయకులు దామోదర్ రెడ్డి, ఎస్ రవీందర్, బీరయ్య,,ఫయాజ్, బేగ్.టీ ఎస్ యు ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డి వర్క్ షాప్ కు రావడం శుభ పరిణామం



కమాన్ పూర్ఏ7: సింగరేణి సంస్థ ఆర్జీ టు వర్క్ షాప్ కు డివైజింగా ఎర్రం వెంకటరామిరెడ్డి రావడం శుభ పరిణామం అని ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ రామారావు పేర్కొన్నారు. గతంలో ఇక్కడ ఎస్ ఈగ పనిచేసే శ్రీరాంపూర్ కాలనీకి వెళ్లి మళ్లీ పదోన్నతి పొంది ఆర్జీ టు వర్క్ షాప్ కు రావడం కార్మికుల్లో ఆనందం వెల్లి విధిస్తోందని పేర్కొన్నారు. కాగా కార్మికులతో కలుపుగోలుగా ఉండే రామ్ రెడ్డి వర్క్ షాప్ కు రావడంతో కార్మికుల్లో నూతన ఉత్తేజం వస్తుందని అన్నారు. ఆయన వర్క్ షాప్ కు మళ్లీ బదిలీ తో రావడం పట్ల ఇంజనీర్లు సతీష్,చక్రవర్తి, సంజీవ్ కుమార్ ,సంపత్ కుమార్, బుద్ధార్తి బాబు ,కార్మికులు సిఐటిసి ఫిట్ సెక్రటరీ నారాయణ, వెంకటస్వామి, అనిల్, నరసింహా రెడ్డి ,తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రకృతి ప్రసాదం.. ఆరోగ్యానికి వరం
# తాటి ముంజులు



ప్రపంచీకరణ .. కార్పొరేటరీకరణతో ప్రకృతి ప్రసాదించే ప్రతి ఫలంలోనూ కల్తీ చోటు చేసుకుంటుంది. కానీ తాటి ముంజలు స్వచ్ఛతే సొంతం చేసుకుంది. మనకు ప్రకృతి ఇచ్చే పండ్లు, కాయలు ఎన్నో కల్తీలతో మార్కెట్‌లోకి వస్తున్నాయి. కొబ్బరి, మామిడి, సీతాఫ లం, జామి, ద్రాక్ష ఇలా అన్నింటికి రసాయనాలు, ఎరువులు, పురుగు మందులు వినియోగిస్తున్నారు. వాటిపై కార్పొరేట్ దృష్టి పడిన తర్వాత స్వచ్ఛమైనవి లభించడం లేదు. కొన్ని విషపూరితంగా మారుతున్నాయ నడంలో సందేహం లేదు. కానీ ఇప్పటికీ తాటి ముంజు లు స్వచ్ఛం గానే లభిస్తున్నాయి. దీంతో ఆరోగ్య ప్రదాతగా విరజిల్లుతున్నాయి. వేసవి కాలంలో లభించే ఇవి ఎండలు, ఉష్ణోగ్రతల నుంచి ఉపశమనం కలిగిస్తున్నాయి. ఒకప్పుడు వీటి అమ్మకాలకు గ్రామీణ ప్రాంతాలకే పరిమితం. ఇప్పుడు వీటికి హైదరాబాద్‌లోనూ గిరాకీ ఉంది.

కమాన్ పూర్, : కల్తీ లేనివి మందులు వాడనివి కేవలం తాటికాయలే.. వేసవి వచ్చిందంటే చాలు తాటి చెట్లకు కాయలు విరివిగా కనిపిస్తాయి. ప్రతి ఒక్కరూ తినాలనే తాపత్రయం పడుతుంటారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో మాత్రమే అందుబాటులో ఉండే తాటి ముంజులు ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో సైతం లభ్యమవుతున్నాయి. హైదరాబాద్ నడిబొడ్డులో కూడా వీటి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. జిల్లా కేంద్రాలతో పాటు మండల కేంద్రాల్లో సైతం తాటి ముంజలు విక్రయిస్తున్నారు. ఏ కాలమైనా పెద్దగా ఇబ్బందులుండవు కానీ, వేసవి కాలం వచ్చిందంటే వేసవి తాపానికి భయపడతాం. ఓవైపు భానుడు భగభగ.. మరోవైపు రోడ్లన్నీ నిప్పుల కుంపటిని తలపించేలా సుర్రుమంటాయి. ఇళ్లలో నీడపట్టున కూర్చున్నా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయిపోతాం. కాలానికి తగ్గట్టు కమ్మని రుచులను వెంటబెట్టుకు వచ్చే తాటి ముంజలను తింటూ వేసవితాపం నుంచి ఉపశమనం పొందుతున్నారు.

తాటి ముంజ మజాయే వేరు..: వేసవిలో ఎన్ని పళ్లు తిన్నా.. శీతల పానీయాలున్నా.. తాటి ముంజల మజాయే వేరుగా ఉంటుంది. వీటికి ఉండే ఆదరణ అంతా ఇంతా కాదు. తాటి ముంజల ధర కూడా ఏమంత తక్కువ కాదు.. పట్టణ ప్రాంతాల్లో చాలా బాగా డిమాండ్ ఉంది. ఆరోగ్యాన్ని అందించడంలో కూడా తాటి ముంజలు ముందుంటాయి. వేసవిలో మాత్రమే లభించే వీటిని సిప్ చేయకుండా ప్రతి ఒక్కరూ తినాలనుకుంటారు. ప్రతి గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి పట్టణ ప్రాంతాల్లో తాటి ముంజలకు డిమాండ్ బాగా పెరిగింది. వేసవిలో మాత్రమే లభించడంతో పాటు ఆరోగ్యానికి మేలు చేయడంతో తాటిముంజలను కొనుగోలు చేయడానికి నగరవాసులు ఆసక్తి చూపుతున్నారు.

**ఎన్నో లాభాలు:** అమ్మకం దారులు రోడ్డు పక్కనే కూర్చుని అమ్మడం మొదలు పెట్టిన గంటల వ్యవధిలోనే అమ్ముడు పోతున్నాయి. ప్రస్తుతం నగరల్లో ఒక ముంజ పది రూపాయలకు విక్రయిస్తున్నారు. తాటి ముంజల్లో విటమిన్ బి7, విటమిన్ , సోడెలుర్ ఫైబర్, పొటాషియం, కాల్షియం విసిమిన్– ఎ, ఎమిన్– డి విటమిన్– జింక్, ఐరన్ లతో పాటు న్యూట్రిన్స్ కూడా పుష్కలంగా ఉంటాయి. వేసవికాలంలో శరీరంలోని లవణ పదార్థాలు చెమట రూపంలో బయటకు వెళ్లిపోతాయి. దీంతో డీహైడ్రేషన్ ఏర్పడి జనం అస్వస్థతకు గురవుతారు. అందుకే ఎండాకాలంలో నీటిని ఎక్కువగా తీసుకోవాలని డాక్టర్లు చెబుతుంటారు. వేసవిలో శరీరానికి నీరు ఒక్కటే సరిపోదు. ఎన్నో రకాల జ్యూస్‌లు, పండ్లు తినాల్ని వస్తుంది. తాటి ముంజలు ఉంటే చాలు ఎంతటి ఎండ తీవ్రతకైనా అలసిపోకుండా యాక్టివ్‌గా ఉంటారు. తాటి ముంజల్లో శరీరానికి అవసరమయ్యే మినరల్స్, షుగర్స్ ఉంటాయి. ఇవి శరీరాన్ని బ్యాలెన్స్‌డ్‌గా ఉంచుతాయి.

శరీరానికి చల్లదనాన్ని అందించడంలో అద్భుతంగా సహాయపడతాయి. వేసవి వల్ల ఒంట్లో పెరిగే వేడిని అమాంతం తగ్గించడంలో తాటి ముంజలు ముందుంటాయి. తాటి ముంజల్లో ట్యూమర్లను తగ్గించే లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి బ్రెస్ట్ క్యాన్సర్ కణాలను డెవలప్ చేసే ఫైటోకెమికల్స్





అంథోసాయనిన్లను నిర్మూలిస్తాయి. వీటిని తరచుగా తీసుకుంటే క్యాన్సర్‌కు దూరంగా ఉండొచ్చు. తాటి ముంజల్లో విటమిన్లు, మినరల్స్, ఐరన్, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. **అనేక రుగ్మతలకు చెక్:** నీటి శాతం ఎక్కువ, క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల అధిక బరువుకు చెక్ పెట్టవచ్చు. తాటి ముంజల్లో పొటాషియం ఎక్కువగా ఉండడంతో రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవచ్చు. పొటాషియం శరీరంలో ఉండే వ్యర్థాలను సమర్థవంతంగా తొలగిస్తుంది. కిడ్నీ లివర్ సమస్యలు కూడా దూరంగా ఉంటాయి. మలబద్ధకంతో ఇబ్బంది పడేవారు తాటి ముంజెలు తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. వేసవిలో వచ్చే వేడి వల్ల విరోచనాల సమస్య వస్తూ ఉంటుంది. తాటి ముంజలు తీసుకోవడం వల్ల సమస్యను పరిష్కరించవచ్చు. కడుపు ఉబ్బరం, కడుపులో వికారం, కడుపు నొప్పి, జీర్ణాశయ సమస్యలు కూడా దూరంగా ఉంటాయి. గర్భవతులకు కలిగే కండరాల తిమ్మిర్లు, అలసట తగ్గించడంలో తాటి ముంజలు బాగా సహాయపడతాయి. శరీరానికి మేలు చేసే పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వేసవి కాలంలో మన శరీరం నుండి చెమట బయటకు పోతుంది. శరీరంలోని పోషకాలు చెమట రూపంలో బయటకు పోతాయి. వాటిని భర్తీ చేయడానికి తాటి ముంజలు ఎంతో అవసరం. **చలువ కోసం:** తాటి ముంజలో తక్కువ మొత్తంలో క్యాలరీలు, ఎక్కువ మొత్తంలో శరీరానికి కావాల్సిన శక్తి ఉంటాయి. కాబట్టి వేసవిలో చలువ కోసం తాటి ముంజల్ని తినడం చాలా అవసరం. కొంతమందికి ఎండాకాలంలో వేడికి ముఖంపై చిన్న చిన్న మొటిమల్లా వస్తుంటాయి. వీటి నుంచి ఉపశమనం పొందాలంటే కూడా తాటి ముంజల్ని తినాల్సిందే! **నిర్జలీకరణం నుంచి ఉపశమనం..:** ఎండాకాలంలో ఎన్ని నీళ్లు తాగినా నిర్జలీకరణ అయిపోవడం సర్వసాధారణం. కాబట్టి ముంజల్లో నీటి శాతం అధికంగా ఉండటం వల్ల వీటిని తింటే ఈ సమస్య నుంచి మనల్ని కాపాడుకోవచ్చు. వేసవిలో శరీరానికి కావాల్సిన మినరల్స్, చక్కెరలను ఇవి సమతుల్యం చేస్తాయి. వీటిలో అధిక మొత్తంలో ఉండే విటమిన్ బి, ఐరన్, క్యాల్షియం శరీరానికి చాలా అవసరం.

ఈ పండ్లు ఆకారంలో లీచీ పండును పోలి ఉంటాయి. రుచి లేత కొబ్బరిలా ఉంటుంది. **గర్భిణులకూ మంచిదే..:** గర్భధారణ సమయంలో కొంతమందికి ఏది తిన్నా జీర్ణం కాకపోవడం లాంటి సమస్య ఎదురవుతుంది. అలాంటి వారు ముంజల్ని తినాలి. ఫలితంగా జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. అంతేకాకుండా.. ఈ సమయంలో ఎదురయ్యే మలబద్ధ కం, ఎసిడిటీ.. లాంటి ఆరోగ్య సమస్యల్ని కూడా దూరం చేస్తాయి. **బరువునూ తగ్గిస్తాయి:** తాటి ముంజల్లో శరీరానికి కావాల్సిన ఎ, బి, సి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం.. వంటివి పుష్కలంగా ఉంటాయి. వీటిలో అధిక మొత్తంలో నీరు ఉండటం వల్ల శరీర బరువును తగ్గించడంలో ఇవి ఎంతగానో తోడ్పడతాయి. అలాగే చికెన్‌పాక్స్‌తో బాధపడే వారికి దురద నుంచి ఉపశమనం అందించి, శరీరాన్ని చల్లగా ఉంచుతాయి. **విషపదార్థాలు మాయం..:** తాటి ముంజలు కాలేయ సంబంధ సమస్యల్ని కూడా తగ్గిస్తాయి. ఈ పండులో అధిక మొత్తంలో ఉండే పొటాషియం మన శరీరంలో ఉండే విషపదార్థాలను తొలగిస్తుంది. **వాంతులయ్యేలా ఉంటే..:** అధిక ఎండ వేడిమికి కొంతమందికి ఒక్కోసారి వాంతులయ్యేట్లు అనిపిస్తుంది. ఇలాంటప్పుడు నిమ్మరసం తాగుతారు. ఒకవేళ నిమ్మరసంతో ఎలాంటి ఫలితం లేకపోతే తాటి ముంజలు తినడం మంచిది. వెంటనే ఆ సెన్సేషన్ నుంచి ఉపశమనం పొందవచ్చు. వేసవిలో అలా కాసేపు బయటికి వెళ్లొస్తేనే అలసిపోతాం కదా! అంతేకాదు.. విపరీతమైన చెమట పోస్తుంది.. ఫలితంగా శరీరం అధిక మొత్తంలో నీటిని కోల్పోతుంది. ఈ క్రమంలో శరీరం కోల్పోయిన నీటిని అందించి, అలసట నుంచి ఉపశమనం పొందడా నికి ఒక సులువైన మార్గం తాటి ముంజల్ని తినడం.. **క్యాన్సర్ల నుంచి..:** తాటి ముంజలు.. వివిధ రకాల ట్యూమర్స్, బ్రెస్ట్ క్యాన్సర్ కణాలను అభివృద్ధి చేసే ఫైటోకెమికల్స్, ఆంథోసయనిన్ లాంటి వాటిని నిర్మూలిస్తాయి. కాబట్టి ఈ పండుని ఎక్కువగా తినడం వల్ల క్యాన్సర్ల నుంచి కూడా దూరంగా ఉండొచ్చు. శరీరంలో గ్లూకోజ్ స్థాయినిపెంచి.. శరీరానికి కావాల్సినమినరల్స్,న్యూట్రియంట్ల శాతాన్ని బ్యాలన్స్ చేయడంలో కూడా ముంజలు కీలక పాత్ర పోషిస్తాయి.

# ఒత్తయిన జుట్టు కోసం



జుట్టు ఒత్తుగా నిగనిగలాడుతూ ఉండాలని ప్రతిఒక్కరూ ఆశపడతారు. కానీ, నేటి ఉరుకులు పరుగుల జీవితంలో జుట్టుపై శ్రద్ధపెట్టే సమయమెక్కడిదీ? జుట్టు సమస్యలకు ఒత్తిడి, నిద్రలేమి వంటి కారణాలెన్నో. చాలామంది జుట్టురాలడం, చుండ్రు వంటి సమస్యలను తగ్గించుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. హెయిర్ ప్యాక్‌లు, మసాజ్‌లు, రకరకాల చిట్కాలు పాటిస్తారు. ఒత్తయిన జుట్టుకోసం మీరూ ఓసారి ఇలా ట్రై చేయండి. క్యారెట్: క్యారెట్ వెంట్రుకలను దృఢంగా ఉంచడంలో తోడ్పడుతుంది. దీనిలో విటమిన్ బీ7 పుష్కలంగా ఉంటుంది. దీన్నే బయోటిన్ అని పిలుస్తారు. ఇది జుట్టు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. అందుకే దీన్ని ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే క్యారెట్‌ని ఉపయోగించి తయారుచేసిన హెయిర్‌ప్యాక్‌ని అప్పుడప్పుడూ వేసుకోవడం ద్వారా మంచి ఫలితం పొందచ్చు. దీనికోసం కొన్ని క్యారెట్ ముక్కలను తీసుకొని నీటిలో వేసి ఉడకబెట్టి మెత్తటి పేస్ట్‌లా తయారుచేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు అప్లై చేసి అరగంట పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత తలస్నానం చేయాలి. ఈ ప్యాక్ వెంట్రుకలు రాలడాన్ని నియంత్రించి వాటిని దృఢంగా పెరిగేలా చేస్తుంది. గ్రీన్ టీ: గ్రీన్ టీ తాగడంతో పాటు తలకు ప్యాక్‌లా పట్టించడం వల్ల కూడా జుట్టు రాలే సమస్యను తగ్గించుకోవచ్చు. దీనికోసం నాలుగైదు గ్రీన్ టీ బ్యాగ్‌లను.. అరలీటర్ నీటిలో వేసి వేడి చేయాలి. నీళ్లు చల్లారిన తర్వాత పక్కన పెట్టుకోవాలి. తలస్నానం చేసిన తర్వాత ఈ నీటితో తలను బాగా తడపాలి. పది నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. ఇది మంచి కండిషనర్‌గా పనిచేస్తుంది. మందారం హెయిర్ ప్యాక్: ముందుగా మందార పూలను రెండు రోజుల పాటు ఎండలో ఆరబెట్టుకోవాలి. పూలతో పొడి చేసుకోవాలి. ఇప్పుడు మూడు టేబుల్ స్పూన్ల పెరుగులో ఓ టేబుల్ స్పూన్ మందారం పొడిని కలపాలి. ఇందులో రోజ్ మేరీ ఎస్సెన్స్ కూడా కలుపుకోవచ్చు. ఇది పింక్ రంగులోకి మారిన తర్వాత తలకు పట్టించి ఆరిన తర్వాత తలస్నానం చేయాలి.

# పర్పుల్ రంగు బెండకాయలను తింటున్నారా.. లేదా..

## తినకపోతే ఈ ప్రయోజనాలను కోల్పోతారు..!



బెండకాయలు మనం తరచూ తినే కూరగాయల్లో ఒకటి. వీటితో కూర, పులుసు, వేపుడు చేస్తుంటారు. చారులోనూ బెండకాయలను వేసి తింటారు. బెండకాయలు ఎంతో రుచిగా ఉంటాయి. వీటితో అనేక రకాల వంటకాలను చేయవచ్చు. అయితే బెండకాయల్లోనూ అనేక రకాలు ఉన్నాయి. వాటిల్లో పర్పుల్ కలర్ బెండకాయలు కూడా ఒకటి. ఆకుపచ్చని బెండకాయల తరువాత మనకు ఇవే అధికంగా లభిస్తాయి. పర్పుల్ కలర్ బెండకాయల్లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్లే ఈ కాయలు ఆ రంగులో ఉంటాయి. ఆంథో సయనిన్స్ అనేవి యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పర్పుల్ కలర్ బెండకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

ఆర్థరైటిస్ నొప్పులకు..: పర్పుల్ రంగు బెండకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ బెండకాయల్లోని ఆంథో సయనిన్స్ యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటాయి. కనుక ఈ కాయలను తింటే ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. వాపులు కూడా తగ్గిపోతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఈ బెండకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ క్యాన్సర్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక ఈ కాయలను తింటే క్యాన్సర్ కణాలు పెరగనీయకుండా అడ్డుకోవచ్చు. పర్పుల్ బెండకాయల్లో మ్యుసిలేజ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జిగురు లాంటి పదార్థం. ఇది మన శరీరంలో చేరితే కొలెస్ట్రాల్‌కు అతుక్కుంటుంది. దీంతో కొలెస్ట్రాల్ తొలగించబడుతుంది. జీర్ణ వ్యవస్థ ద్వారా అది బయటకు వస్తుంది. దీని వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. షుగర్ ఉన్నవారికి..: ఈ కాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు ఈ బెండకాయలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం పర్పుల్ రంగు బెండకాయలను తినడం వల్ల షుగర్ లెవల్స్‌ను సైతం తగ్గించుకోవచ్చు. ఈ కాయల్లో ఉండే పలు రకాల సమ్మేళనాలు ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా గ్రహిస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గిపోతాయి. ఈ కాయల్లో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అలాగే షుగర్ లెవల్స్ తగ్గేందుకు కూడా సహాయం చేస్తుంది. అనేక విటమిన్లు, మినరల్స్..: పర్పుల్ కలర్ బెండకాయలలో అనేక విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఈ కాయల్లో విటమిన్ సి ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్ట పరుస్తుంది. వీటిల్లో ఉండే విటమిన్ కె గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం అవకుండా జాగ్రత్త పడవచ్చు. ఈ కాయల్లో ఉండే విటమిన్ బి9 (ఫోలేట్) గర్భిణీలకు ఎంతో మేలు చేస్తుంది. శిశువు ఎదుగుదలకు సహాయ పడుతుంది. ఈ బెండకాయల్లో ఉండే విటమిన్ ఎ రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు కంటి చూపును మెరుగు పరుస్తుంది. కణాలు నిర్మాణం అయ్యేలా చూస్తుంది. పర్పుల్ కలర్ బెండకాయల్లో అనేక రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇవి శరీరంలో శక్తి స్థాయిలను పెంచుతాయి. మెటబాలిజం సరిగ్గా ఉండేలా చూస్తాయి. ఇలా ఈ బెండకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.


# గర్భం దాల్చిన తొలి నాళ్లలో మహిళల్లో కనిపించే సంకేతాలు, లక్షణాలు ఇవే..!

గర్భం దాల్చడం అన్నది మహిళలకు మాత్రమే లభించిన ఒక గొప్ప వరం. ఈ క్రమంలోనే సంతానం లేని ఎందరో మహిళలు సంతానం పొందేందుకు ఆరాట పడుతుంటారు. ప్రస్తుతం చాలా మంది ఆలస్యంగా వివాహాలు చేసుకుంటున్నారు, దీనికి తోడు హార్మోన్ల సమస్యలు వస్తున్నాయి. కనుక చాలా మంది మహిళలు సంతానం పొందలేకపోతున్నారు. అయితే గర్భం దాల్చిన మహిళలకు మాత్రం మొదటి సారి అయితే లక్షణాలు సరిగ్గా తెలియవు. తాము గర్భం ధరించామని కూడా గుర్తించలేరు. కానీ శరీరం తెలియజేసే కొన్ని సంకేతాలు, లక్షణాలను పరిశీలిస్తే మహిళలకు తాము గర్భం దాల్చారో లేదో అన్న విషయం సులభంగా ఇట్టే తెలిసిపోతుంది. ఆ సమయంలో మహిళల్లో కొన్ని నిర్దిష్టమైన లక్షణాలు కనిపిస్తాయి.

నొప్పులు..: గర్భం దాల్చిన మహిళల్లో చాలా వరకు మొదటి రెండు వారాల వరకు ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరికి మాత్రం పలు లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా శుక్రకణంతో ఫలదీకరణం చెందిన అండం గర్భాశయ గోడకు చేరుతుంది. ఆ సమయంలో కాస్త రక్త స్రావం అవుతుంది. పీరియడ్స్ వచ్చాక లేదా రావడానికి కొన్ని రోజుల ముందు ఇలా జరుగుతుంది. దీన్ని చూసి చాలా మంది మహిళలు నెలసరి సరిగ్గా రావడం లేదని భావిస్తారు. కానీ గర్భం దాల్చారు అన్న విషయాన్ని గుర్తించలేరు. గర్భం దాల్చిన మహిళలకు పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పుల లాంటి నొప్పులు వస్తాయి. దీంతో ఆ నొప్పులను పోల్చులేకపోతారు. ఇలా కూడా వారికి ఆ విషయం తెలియదు.

నీరసం, అలసట..: ఉన్నట్లుండి సడెన్‌గా నీరసం వస్తున్నా, తీవ్రమైన అలసటగా ఉన్నా, విశ్రాంతి తీసుకోవాలని అనిపిస్తున్నా అది గర్భం వచ్చిందన్న విషయాన్ని తెలియజేస్తుంది. అయితే కొందరు మహిళలకు హార్మోన్లలో వచ్చే హెచ్చు తగ్గుల కారణంగా కూడా ఇలా జరుగుతుంది. కనుక ఈ సమస్య ఉంటే డాక్టర్‌ను సంప్రదిస్తే పరీక్ష చేసి సరైన సమస్య నిర్ధారిస్తారు. దీంతో అందుకు అనుగుణంగా చికిత్స తీసుకోవ చ్చు. అలాగే గర్భం దాల్చిన మహిళల్లో కొందరికి స్తనాలు మృదువుగా మారి కాస్త వాపులకు గురైనట్లు అవుతాయి. ముట్టుకుంటే భారంగా అనిపిస్తాయి. కొందరికి ఆ భాగాల్లో సూదులతో గుచ్చినట్లు కూడా అనిపిస్తుంది. నిపుల్స్ ముదురు గోధుమ రంగులోకి మారుతాయి.

ఈ లక్షణాలు కూడా ఉంటాయి..: గర్భం దాల్చిన మహిళలకు పీరియడ్స్ రావు. మహిళలు తమ పీరియడ్‌ను మిస్ అయితే గర్భం దాల్చారేమో చెక్ చేసుకోవాలి. ఇందుకు అవసరం అయితే



టెస్టింగ్ కిట్‌ను వాడవచ్చు. కొన్ని సార్లు ఈ కిట్స్ ద్వారా సరైన ఫలితాలు రావు. కనుక డాక్టర్‌ను కలిసి పరీక్ష చేయించుకుంటే మంచిది. అలాగే మూత్ర విసర్జన తరచూ చేయాల్సి రావడం, వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం, ఆహారం బాగా తినాలని అనిపించడం, మూడ్ మారుతుండడం, తలనొప్పి, మలబద్ధకం, కడుపు ఉబ్బరం, శరీర ఉష్ణోగ్రతలో తీవ్రమైన హెచ్చు తగ్గులు వెంట వెంటనే రావడం, వాసన చూసే శక్తి పెరగడం, నోట్లో లోహపు రుచి అనిపించడం.. ఇవన్నీ గర్భం దాల్చారని తెలియజేసేసంకేతాలు. అయితేఇవి అందరి లోనూ కనిపించాలని నియమం ఏమీ లేదు. కనుక ఈ సూచనలు కనిపిస్తే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవడం మంచిది.

# ఏం మాయ చేశావో రేవంత్...



హైదరాబాద్, మే 7,: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జాయింట్ యాక్షన్ కమిటీ మే 7, 2025 నుంచి ప్రారంభం కావాల్సిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసింది. రవాణా శాఖ మంత్రితో జరిగిన చర్చలు సఫలమవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, డిమాండ్లు నెరవేరకపోతే భవిష్యత్తులో మళ్లీ సమ్మెకు దిగుతామని జేఏసీ హెచ్చరించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమ్మెను నివారించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన వ్యూహంలో బహిరంగ విజ్ఞప్తులు, ఆర్థిక సంక్షోభం గురించి స్పష్టత, చర్చలకు తలుపులు తెరవడం ఉన్నాయి రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ, ఆర్టీసీ ఇప్పుడిప్పుడే లాభాల బాటలో ఉందని, సమ్మె వల్ల సంస్థకు, రాష్ట్రానికి నష్టం జరుగుతుందని అన్నారు. ఆర్టీసీని "మీ సంస్థ"గా అభివర్ణిస్తూ, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని చెప్పారు. ఆర్థిక సంక్షోభం వివరణ: రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉందని, నెలకు రూ.18,500 కోట్ల ఆదాయంలో రూ.6,500 కోట్లు అప్పుల చెల్లింపుకు, రూ.6,500 కోట్లు జీతాలు, పెన్షన్లకు ఖర్చవుతున్నాయని వివరించారు. రాష్ట్రానికి కనీసం రూ.22,500 కోట్లు అవసరమని, ప్రస్తుతం రూ.12,000 కోట్ల లోటు ఉందని తెలిపారు. ఈ పరిస్థితిలో సమ్మె సరైన నిర్ణయం కాదని వాదించారు.: సమస్యలను చర్చించడానికి రవాణా మంత్రితో సంప్రదించాలని, ప్రభుత్వం లాభాలను కార్మికుల చేతుల్లో పెడతామని, వాటిని ఎలా ఉపయోగించాలో సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ సానుకూల వైఖరి కార్మికులలో విశ్వాసం కలిగించింది. రేవంత్ రెడ్డి ఈ విధంగా భావోద్వేగ, ఆర్థిక, మరియు రాజకీయ కోణాలను సమర్థవంతంగా ఉపయోగించి సమ్మెను తాత్కాలికంగా నివారించారు. సమ్మె వాయిదా వెనుక చర్చలు, ఒత్తిళ్లు, మరియు వ్యూహాత్మక నిర్ణయాలు ఉన్నాయి. రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో జరిగిన చర్చలు నిర్ణయాత్మకంగా ఉన్నాయి. ఈ చర్చలకు ముందు, ఏంఅ సమ్మెకు పూర్తిగా సిద్ధమై, హైదరాబాద్‌లో కవాతు నిర్వహించి, తమ ఐక్యతను చాటింది. అయితే, ప్రభుత్వం చివరి నిమిషంలో చర్చలకు ఆహ్వానించడం, హామీలు ఇవ్వడం వల్ల ఏంఅ సమ్మెను వాయిదా వేసింది. సమ్మె ఒత్తిడి మధ్య, ప్రభుత్వం ఆర్టీసీతో సహా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులుతో కమిటీ ఏర్పాటు చేసింది.

పరిష్కారానికి హామీలు..: సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ ఏంఅ నేతలు జరిపిన చర్చలు జరిపారు. ఇందులో సానుకూల ఫలితాలను ఇచ్చాయి. ప్రభుత్వం ఇచ్చిన కీలక హామీలు ఇవీ.

ఆంక్షల ఎత్తివేత: ఆర్టీసీ యూనియన్లపై ఉన్న ఆంక్షలను తొలగిస్తామని హామీ. ఖాళీల భర్తీ: ఆర్టీసీలో ఖాళీలను త్వరలో భర్తీ చేస్తామని హామీ. ఉద్యోగ భద్రత: ఉద్యోగ భద్రతకు సంబంధించి సర్క్యులర్ జారీ చేస్తామని హామీ. విద్యుత్ బస్సుల సమీకరణ: కేంద్రం నుంచి రాయితీపై విద్యుత్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అందజేస్తామనిహామీ. కారుణ్య నియామకాలు: కారుణ్య నియామకాలను రెగ్యులర్ ప్రాతిపదికన చేపడతామని హామీ.

ప్రభుత్వ ఉద్యోగుల గుర్తింపు: ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే విషయంలో సానుకూలంగా స్పందించారు. ఈ హామీలపై నమ్మకంతో ఏంఅ తాత్కాలికంగా సమ్మెను వాయిదా వేసింది. అయితే, ఈ హామీలు అమలులో స్పష్టత లేకపోతే, మళ్లీ సమ్మెకు దిగుతామని ఏంఅ చైర్మన్ వెంకన్న స్పష్టం చేశారు. గత నెలలో, ఆర్టీసీ ఏంఅ తమ 21 డిమాండ్లు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, జీతాల సవరణ, బకాయిల చెల్లింపు వంటివి నెరవేర్చకపోవడంతో మే 6, 2025 అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ప్రకటించింది. ఈ మేరకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మరియు లేబర్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకపోవడంతో సమ్మె నిర్ణయం తీసుకున్నారు. అయితే, ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకొని, మే 6న చర్చలకు ఆహ్వానించడం వల్ల సమ్మె తాత్కాలికంగా నిలిచిపోయింది. ఆర్టీసీ సమ్మెతోపాటు, తెలంగాణలోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో సీనియర్ ఐఏఎస్ అధికారులు నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, మరియు కృష్ణ భాస్కర్ ఉన్నారు. ఈ కమిటీ ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి, వారి సమస్యలపై నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. ఈ చర్య ఆర్టీసీతో సహా ఇతర రంగాల ఉద్యోగుల సమస్యలను దీర్ఘకాలంలో పరిష్కరించే దిశగా ఒక అడుగుగా చూడవచ్చు. సమ్మె వాయిదాతో లక్షలాది మంది ప్రయాణికులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వారు ఊపిరి పీల్చుకున్నారు. ఆర్టీసీ బస్సులపై ఆధారపడే విద్యార్థులు, ఉద్యోగులు, మరియు చిన్న వ్యాపారులకు ఈ నిర్ణయం తాత్కాలిక ఉపశమనం కలిగించింది. అయితే, ఏంఅ సమ్మెను పూర్తిగా రద్దు చేయకుండా తాత్కాలికంగా వాయిదా వేయడం, డిమాండ్ల అమలుపై ఒత్తిడిని కొనసాగించే వ్యూహంగా కనిపిస్తోంది.

## వేంపాడు ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**-నూతన రేషన్ షాపు ను ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్**



మంథని ప్రతినిధి,మే 07: వేంపాడు ప్రజలకు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఇచ్చిన హామీని నెరవేర్చారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ అన్నారు. మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని వేంపాడు గ్రామ ప్రజలు రేషన్ సరుకుల కొరకు అనేక ప్రయాసలకు ఓర్చుతు ఉదృతంగా ప్రవహించే బొక్కల వాగు దాటి రేషన్ సరుకులు తీసుకోవడం జరిగేది ఇట్టి సమస్యను గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి గ్రామ ప్రజలు తీసుకువచ్చారు. ఆ సమయంలో శ్రీధర్ బాబు అసెంబ్లీ ఎన్నికల అనంతరం గ్రామంలో తప్పకుండా రేషన్ షాపు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బుధవారం ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో వేం పాడు గ్రామంలో నూతన రేషన్ షాపు ను ఏర్పాటు చేయగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రేషన్ షాపు ప్రారంభించ డం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజీమ్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ అమిరిశెట్టి శ్యామలకుమారస్వామి, నాయకు లు తోకల మల్లేష్, కావటి భూమయ్య, సమ్మయ్య, సందీప్, అయిలి మల్లేష్, కుమారస్వామి, శ్రీనివాస్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ప్రతి రోజు కనీసం 6 లారీల నుండి 8 లారీల ధాన్యం లోడ్ తరలించాలి**
**-కొనుగోలు కేంద్రాల వద్ద రవాణా వాహనాలు హమాలీల కొరత రాకుండా చర్యలు**
**-అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి**
**-ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

మంథని ప్రతినిధి (ముత్తారం),మే 07: యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలోని ముత్తారం, మచ్చుపేట, పారుపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో వేగవంతంగా జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యమైన ధాన్యం స్టాక్ వేచి ఉండకుండా ఎప్పటికప్పుడు కాంటా వేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు కొనుగోలు కేంద్రాల నుంచి కనీసం 6 నుంచి 8 లారీల వరకు లోడ్ రైస్ మిల్లులకు తరలించాలని, ఎక్కడ హమాలీల, రవాణా వాహనాల కొరత రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.

అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కురిస్తే టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ముత్తారం మండల హెడ్ క్వార్టర్ లో జరుగుతున్న వరంగల్ - మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎన్.జి పనులను పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో ఉన్న చెల్లింపులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ముత్తారం తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఓ సురేష్, ఏ.డి.ఏ వ్యవసాయ శాఖ అధికారి అంజని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## ఏడుకొండలకు ఆనుకొని ఉన్న భూములను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించరాదు

**తిరుమలలో టిటిడి బోర్డు సభ్యులు నిర్ణయం**




తిరుమల: ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఏడుకొండలకు ఆనుకొని ఉన్న భూములను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించరాదని నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు వెల్లడించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో బుధవారం టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇది వరకే తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామంలోని సర్వే నెం.604లో ఆంధ్ర ప్రదేశ్ టూరిజం అథారిటీ (ఏపీటీఏ) కు చెందిన 24.68 ఎకరాల భూమిని టీటీడీకి బదలాయించాలని గతంలో టిటిడి బోర్డు నిర్ణయం తీసుకోవడమైనది. ఆ స్థలానికి బదులుగా తిరుపతి అర్బన్ సర్వే నెం.588-ఏ లో ఉన్న టీటీడీకి చెందిన 24.68 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏ బదలాయింపునకు టిటిడి బోర్డు ఆమోదం తెలిపింది. అదేవిధంగా తిరుపతి రూరల్ లోని సర్వే నెం.604లోని ఏపీటీఏకు చెందిన మరో 10.32 ఎకరాల స్థలాన్ని టీటీడీకి బదలాయించడం, దానికి బదులుగా తిరుపతి అర్బన్ లోని సర్వే నెంబర్ 588-ఏ లోని టీటీడీకి చెందిన 10.32 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏకు కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని టిటిడి బోర్డు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

## రైలులో గంజాయి స్వాధీనం.. ఇద్దరు అరెస్టు



సికింద్రాబాద్. : గంజాయి అక్రమ రవాణా ముఠా గుట్టును రైల్వే పోలీసులు రట్టు చేసారు. కాచిగూడ రైల్వే స్టేషన్ లో ఇద్దరు ముఠా సభ్యులను అరెస్ట్ వారి నుండి లక్షా 57వేల విలువైన 3కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు సికింద్రాబాద్ జీఆర్పీ డీఎస్పీ ఎస్ ఎన్ జావేద్ తెలిపారు. కాచిగూడ జీఆర్పీ ఇన్ స్పెక్టర్ ఆర్ ఎల్లప్ప ఆధ్వర్యంలో జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా జరిపిన ఆకస్మిక తనిఖీల్లో 1వ ప్లాట్ ఫారంపై ఒరిస్సాకు చెందిన భాగబన్ చంప్టి, సుమంత మహంతి అనే ఇద్దరు వ్యక్తులు గంజాయితో పట్టుబడ్డారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా విశాఖ పట్నం నుండి విశాఖపట్నం మహబూబ్ నగర్ ఎక్స్ ప్రెస్ రైల్‌లో హైదరాబాద్‌కు గంజాయిని తరలిస్తున్నట్లు తేలిందని చెప్పారు. ప్రధాన నిందితుడు ఒరిస్సాకే చెందినభవన్‌సుబుధి ఆదేశాల తో గంజాయిని హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు ఒక ట్రిప్ కు వారికి 5వేలు చొప్పున కమిషన్ అతడు ఇస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. విశాఖ పట్నంలో తమకు అప్పగించిన గంజాయిని హైదరాబాద్ లో తిరిగి అతడికి అప్పగించడం కోసమే రైల్వే స్టేషన్ లో వేచి ఉన్నట్లు వెల్లడించారు. వీరి నుండి 1.57లక్షల విలువైన గంజాయి స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు చెప్పిన డీఎస్పీ కేసు నమోదు చేసుకొని ప్రధాన నిందితుడి వేటలో పడినట్లు వివరించారు.

## శిశుగృహ నుండి శిశువు దత్తత



కరీంనగర్ మే 07: మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న 5 నెలల ఆడ శిశువును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా హైదరాబాద్ పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్లో పెరుగుతున్న 13 సంవత్సరాల బాబును కరీంనగర్ కు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. రక్త సంబంధీకుల నుండి కూడా చట్టబద్ధమైన దత్తత తప్పనిసరి అన్నారు. ఇందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సిడబ్ల్యుసి చైర్పర్సన్ ధనలక్ష్మి, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్విని, సీసీఐ నిర్వాహకురాలు సిరిల్, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల జాడ లేకుండా భారత్ మరింత గట్టిగా బుద్ధి చెప్పాలి


**పహల్గాం బాధిత కుటుంబ సభ్యులు**



అమరావతి : పాకిస్తాన్ ఉగ్ర శిబిరాలపై భారత ఆర్మీ దాడుల పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పహల్గామ్ బాధిత కుటుంబ సభ్యులు( %ఖుష్ఘుశ్రీస్థుఎ జఊవ్లిఊఎం% ) స్పందించారు. ఉగ్రవాదుల చేతిలో మరెవరు కూడా ప్రాణాలు కోల్పోకుండా , ఉగ్రవాదులు అనేవారు లేకుండా భారత్ మరింత గట్టిగా బుద్ధి చెప్పాలని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పై నెల్లూర్‌కు చెందిన మధుసూదన్‌రావు కుటుంబ సభ్యులు మాట్లాడారు. ఘటనలో మరణించిన మధుసూదన్‌రావు తల్లి పద్మావతి మాట్లాడుతూ నా కడుపు కోత ఏ తల్లికి రాకుండా ఉగ్రవాదులను అంతం చేయాలని అన్నారు. తమ కుటుంబానికి ఉగ్రవాదులు తీరని ద్రోహం చేశారని కొడుకును తలుచుకుని రోధించారు. మధుసూదన్ సోదరి విజయలక్ష్మి , మధుసూదన్ మామ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఉగ్ర స్థావరాలపై దాడులు చేయడం తమ కుటుంబానికి ఊరట కలిగిస్తోందని తెలిపారు. ఇప్పటికీ తమ సోదరుడి మరణం షాక్ నుంచి తేరుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

## మంథనిలో ఘనంగా శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు

**-మంథని పురవీధుల గుండా వాసవి మాత ఉత్సవ విగ్రహంతో భారి శోభ యాత్ర**
**-అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



మంథని ప్రతినిధి,మే 07: మంథని పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు నెల రోజుల నుండి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా నెల రోజుల పాటు జయంతి వేడుకలు నిర్వహించడం చాలా గొప్ప విషయంగా చెప్పవచ్చు. బుధవారం వాసవి మాత జయంతి సందర్భంగా మంథని పట్టణంలోని దేవాలయంలో తెల్లవారుజామున మంగళ స్నానం, అలంకరణ, అభిషేకాలు, లలితా పారాయణం, వాసవి జీవిత చరిత్ర భజనలు మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మంగళహారతి నిర్వహించి తీర్థప్రసాదాలు వితరణ, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమా లకు ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు నలమాస్ ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మంథని పురవీధుల గుండా వాసవి మాత ఉత్సవ విగ్రహాలతో బారి శోభ యాత్ర ను ఘనంగా నిర్వహించారు. మహిళలలు కోలాటాలు, వివిధ సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా, మంథని ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఎల్లంకి వంశీధర్, మహిళా సంఘం అధ్యక్షురాలు రాచర్ల తిరుమల, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఒల్లాల సత్యనారాయణ, రాచర్ల నాగరాజు, ఒల్లాల నాగరాజు,ఒల్లాల వెంకటేశ్వర్లు, ఎల్లంకి హరి,మేఘ శ్యామ్,ఒల్లాల అశోక్, కిరణ్, కొమురవెల్లి శ్రీధర్, కజ్జపూ శ్యామ్, కేశెట్టి రమేష్, కొమురవెల్లి తిరుపతి, రేపాల సత్యనారాయణ, ఎల్లంకి రాధిక, రావి కంటి రాధ,ఒల్లాల వాణి, కొత్త పుష్పలత, కుక్కడపు సుమతి, తోట సుజాత,తోట సునీత, రాగా సంధ్య, కేసెట్టి స్వాతి, దేవి , ఎల్లంకి లత లతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem
(Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.